




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 30-04-2022 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 190 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ప్రత్యేక యూనివర్సిటీలుగా
# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు

- బోధన సిబ్బంది భర్తీకి గ్రీన్ సిగ్నల్.. -అత్యుత్తమంగా డిగ్రీ విద్య..

విద్యపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్..



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో టీచింగ్ స్టాఫ్ నియామకాల్లో సిఫార్సులకు అవకాశం లేదని సీఎం జగన్ స్పష్టం చేశారు. సమర్థులు, ప్రతిభ ఉన్న వారినే టీచింగ్ స్టాఫ్‌గా తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఉన్నత విద్యపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్.. అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలు నిర్వహించి టీచింగ్ స్టాఫ్‌ను ఎంపిక చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల్లో క్రమశిక్షణ, పారదర్శకత చాలా ముఖ్యమని సీఎం పేర్కొన్నారు. ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఒక ప్రత్యేక యూనివర్సిటీ కిందకు తీసుకురావాలని సీఎం

తరువాయి 2లో..

## వచ్చే సాంకేతిక విప్లవానికి
# నాయకత్వం భారత్‌దే..



బెంగళూరు : సెమీకండక్టర్ సాంకేతికతల రంగంలో పెట్టుబడులకు భారత్ ఆకర్షణీయ గమ్యస్థానంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 2026 నాటికి దేశంలో సెమీకండక్టర్ల వినియోగం 80 బిలియన్ డాలర్లు దాటుతుందని, అదే 2030 నాటికి 110 బిలి యన్ డాలర్లకు చేరుకుంటుదని వెల్లడించారు. బెంగళూరులో ఏర్పాటు చేసిన మూడు రోజుల 'సెమీకాన్ ఇండియా కాన్ఫరెన్స్-2022'ను శుక్రవారం ఆన్‌లైన్ వేదికగా ప్రారంభించిన ప్రధాని ఈ మేరకు ప్రసంగించారు.

130 కోట్లకుపైగా పౌరులను అనుసంధానం చేయడానికి భారత్.. అనేక డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆరోగ్యం, సంక్షేమం మొదలు పాలనలోని అన్ని రంగాల్లో డిజిటల్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు చెప్పారు. 5జీ, ఐఓటీ, క్లీన్ ఎనర్జీ సాంకేతికతల

తరువాయి 2లో..

## కేటీఆర్‌ను ఏపీకి ఆహ్వానించిన
## మంత్రి గుడివాడ అమరనాథ్



న్యూఢిల్లీ: ఏపీలో మౌలిక సదుపాయాలు సరిగా లేవంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని ఏపీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన మాటలు వెనక్కు తీసుకోవాలని కేటీఆర్‌కు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాలు, జరిగిన అభివృద్ధిని పరిశీలించేందుకు నాలుగు బస్సులు కాదు, నాలుగు వందల బస్సులతో ఏపీకి రావాలని మంత్రి గుడివాడ అమరనాథ్ కేటీఆర్‌ను ఆహ్వానించారు.

ఈ మేరకు మంత్రి గుడివాడ అమరనాథ్ మీడియాతో మాట్లాడుతూ... ఒక నగరాన్ని చూసి రాష్ట్రం అంతా బాగుం దని అనుకోవడం పొరపాటు. భాగ్యనగరం అభివృద్ధిలో ఆంధ్రుల పాత్ర ఎంతో ఉంది. లక్షన్నర కోట్లు నేరుగా ప్రజలకు అందించిన ఘనత మాది. 32 లక్షల మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చాం, ఇది ప్రపంచ రికార్డు. ఏపీలో గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు చూడండి. గ్రామసచివాలయాలు సందర్శించండి. 16 రాష్ట్రాలలో పవర్ కట్ ఉంది. ఇది తాత్కాలిక సమస్య మాత్రమే దీన్ని అధిగమిస్తాం. తెలంగాణలో కూడా కరెంట్ కోతలు ఉన్నాయి. కేటీఆర్ తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలి. ఐటీ పరంగా హైదరాబాద్‌కు అడ్వాంటేజ్ ఉంది. ఏపీలోనూ తీరప్రాంతంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నాం. ఏపీని పారిశ్రామికంగానూ అభివృద్ధి చేస్తాం. త్వరలో సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో దావోస్ వెళ్లి పెట్టుబడులు తీసుకువస్తాం' అని మంత్రి గుడివాడ అమరనాథ్ తెలిపారు.

# పదవతరగతి పేపర్ లీక్ వార్తలు బోగస్

- విద్యార్థులను, తల్లిదండ్రులను క్షోభకు గురిచేస్తున్న ఎల్లో గ్యాంగ్
- పేదలకు మంచి జరుగుతుందంటే తట్టుకోలేకపోతున్న బాబు, ఎల్లో మీడియా
- ఎవరు అడ్డుపడినా ప్రజా సంక్షేమం ఆగదు
- ప్రభుత్వాస్పత్రులో పుష్కలంగా మందులు
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తెలుగుదేశం అధినేత చంద్రబాబును ఓడించినందుకు ప్రజలపై పగబట్టి, చివరకు పరీక్షలు రాస్తున్న టెన్త్ క్లాస్ విద్యార్థులనూ వదలడం లేదని వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు.

శుక్రవారం పలు అంశాలపై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకైందని బోగస్ వార్తలతో లక్షల కుటుంబాలను చంద్రబాబు తన అనుకుల మీడియా క్షోభకు గురిచేసిందని మండిపడ్డారు. రాజకీయాలలో దిగజారుడు ఈ స్థాయిలో ఉంటుందా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీని వెనక పచ్చ గ్యాంగే ఉందని, దర్యాప్తులో అన్ని బయటకు వస్తాయాని పేర్కొన్నారు.

రాష్ట్రంలో పేదలకు మంచి జరుగుతుంటే చంద్రబాబు, ఎల్లో మీడియా చూసి తట్టుకోలేకపోతున్నారని ఆయన మండిపడ్డారు. పేదలకు

తరువాయి 4లో..

## 'దిశ చట్టంతోనే రమ్య కుటుంబానికి న్యాయం జరిగింది'



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రమ్య హత్యలో శశికృష్ణకు ఉరి శిక్ష పడడం చారిత్రకమైన తీర్పుని స్వాగతిస్తున్నట్లు హోంమంత్రి తానేటి వనిత అన్నారు. శుక్రవారం మంత్రి కోర్టు తీర్పు అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. హత్య జరిగిన పది గంటల వ్యవధిలో శశికృషను

తరువాయి 2లో..

## వంట నూనె ధరలు పెంచితే
# కఠిన చర్యలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వంట నూనె ధరలు పెంచితే సంబంధిత దుకాణాదారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. కలక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన వంట నూనెల ధరల పై సివిల్ సప్లై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ కారణాలు చూపి వంట నూనెల రేట్లు పెంచడాన్ని తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఎం.ఆర్.పి ధరలు కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైతు బజారులో కూడా వంటనూనె విక్రయించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరా అధికారి జి.సూర్యప్రకాష్ రావు, విజిలెన్స్ డి.ఎస్.పి. అన్నెపు నరసింహమూర్తి, మార్కెటింగ్ శాఖ ఎడి ఎం .కాళేశ్వరరావు, డిప్యూటి కంట్రోలర్ లీగల్ మెట్రాలిజి బి. మధుసూదన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






తరువాయి 2లో..






అనకాపల్లి (జిల్లా), పెందుర్తి నియోజకవర్గం, సబ్బవరం మండలం , పైడివాడ అగ్రహారం లో ఉమ్మడి విశాఖ పట్నంలో 1.23 లక్షల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ ప్రారంభంత్సవ కార్యక్రమంనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పుర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్నా సబ్బవరం వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద.



అనకాపల్లి జిల్లా,సబ్బవరం మండలం,పైడివాడ అగ్రహారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి

## మోడీ విధానాలు దుర్మార్గం



గాజువాక (విజయభాను న్యూస్) :

: ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలు దుర్మార్గమని , కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే కేంద్ర ప్రభుత్వం పై పోరు సాగిస్తామని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ స్పష్టం చేసింది. కూర్మ న్న పాలెం కూడలిలో పరిరక్షణ పోరాట కమిటీ చేపట్టిన దీక్షలు శుక్రవారం కు 442 వ రోజు కు చేరుకున్నాయి దీక్షల నుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే దేశం లోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మేసారని ,విశాఖ ఉక్కు ను కూడా ప్రైవేటీకరణ చేయడానికి పూను కోవడం దుర్మార్గ మన్నా రు .మోడీ విధానాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని అన్నారు. ఈ దీక్షల్లో ఎల్.ఎం.ఎం.ఎం , డబ్లు అర్.ఎం -1, ఆర్. ఎస్.అండ్ అర్ ఎస్. విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. ఇంకా ఈ దీక్షల్లో కార్మిక నేతలు డి.సంపూర్ణం ,గుమ్మడి నరేంద్ర, జి.ఆనంద్, ఎం. త్రినాథ్ ,యూ.వి రావు, మురళీ, ఏ. వీ.రావు, సీతా రామరాజు పాల్గొన్నారు.

**మాధారం మైన్స్ ఉద్యోగుల సంఘీ భావం.....**

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేపడుతున్న దీక్షలకు మాదారం మైన్స్ కు చెందిన ఉద్యోగులు ఉక్కు దీక్షా శిభిరం వద్దకు వచ్చి సంఘీభావం ప్రకటించారు.

## అధిక ధరలు వసూలు చేస్తే క్రిమినల్ చర్యలు

### జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్

శ్రీకాకుళం : జిల్లాలో ప్రైవేటు అంబులెన్సు యజమానులు రోగుల నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తే, అటువంటి అంబులెన్సు యజమానులను అరెస్ట్ చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అంబులెన్స్ యజమానులతో జిల్లా యస్.పి జి.పి.రాధికతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు అంబులెన్స్ యజమానులు రోగుల నుండి అధికంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ప్రైవేటు అంబులెన్సుల యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కట్టుబడి ఉండాలని, అంతకుమించి అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తప్పవని అన్నారు.

# త్రాగు నీటి పంపింగ్ హౌస్‌లను తనిఖీ చేసిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ శుక్రవారం పద్మనాభపురం త్రాగునీటి పంపిణీ హౌస్ ను, వేపగుంట పంప్ హౌస్ ను పరిశీలించి, సిబ్బంది నిర్వహిస్తున్న విధుల చార్టును, హాజరును, వాటర్ డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్, నీటి సామర్థ్యం రిజిస్టర్, క్వాలిటీ రిజిస్టర్ మొదలైనవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పంప్ హౌస్ కి ఏ ఏ మార్గాల ద్వారా నీరు వస్తుంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైవాడ నుండి గ్రావిటీ ద్వారా పద్మనాభపురం పంప్ హౌస్ కి వస్తుందని, ఆ నీటిని పంపింగ్ ద్వారా ఏయే ప్రాంతాలకు త్రాగునీరు అందుతుంది అని ఆరా తీశారు. పంప్ హౌస్ నుండి మాధవధార, ఎన్ఎస్టిఎల్, గాజువాక, గోపాలపట్నం తదితర ప్రాంతాలకు పంపిణీ అవుతుందని సిబ్బంది తెలపగా, త్రాగు నీటి నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని, మోటార్ల రిపేరు, విద్యుత్తు సమస్యలను వెనువెంటనే రిపేరు చేసి ప్రజలకు తాగునీరు అందించాలని సూచించారు. ప్రక్కనే కొత్తగా నిర్మిస్తున్న 24 ఇ 7 పంపుహౌస్ ను పరిశీలించారు. పంప్ హౌస్ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. అనంతరం పద్మనాభపురం కొండపై ఉన్న రిజర్వాయర్ కు వెళ్లి వాటరు లైన్ల ఇబ్బందులను తొలగించి, పంపిణీ సక్రమంగా జరిగేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. కొండ చుట్టూ ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని, ఆక్రమణలు జరగకుండా చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనంతరం వేపగుంట రిజర్వాయర్లను, అక్కడ ఉన్న ఆర్వో ప్లాంట్ పని చేయు విధానాన్ని పరిశీలించి, వారికి తగు సూచనలు ఇచ్చారు. ప్రజలకు అందించే త్రాగు నీటి నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీరు కెవిఎన్ రవి, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఏడుకొండలు, పిల్లి వెంకట రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లుల మాధవ రావు, లక్ష్మోజి, సహాయక ఇంజనీరు రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## ప్రత్యేక యూనివర్సిటీలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు

అభిప్రాయపడ్డారు. కోర్సులో భాగంగా పట్టభద్రులకు 10 నెలల ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేయాలన్నారు. త్వరలో రాష్ట్రంలో ఏర్పడే 30 నైపుణ్య కళాశాలల్లో ఇంటర్న్‌షిప్ ఉండేలా చూడాలన్నారు.

జీఈఆర్ గణనీయంగా పెరగాలి, కచ్చితంగా దీన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి, జీఈఆర్ 80శాతానికి పైగా ఉండాలి ఉద్యోగాలను కల్పించే చదువులు దిశగా కోర్సులు ఉండాలి, ఇప్పుడున్న కోర్సులకు సంబంధించి అనుబంధకోర్సులు, ప్రత్యేక కోర్సులు తీసుకురావాలి, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు వీలుగా ఇంగ్లిషుపై పట్టు, ప్రావీణ్యం విద్యార్థులకు రావాలి. వీటిపై అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి జీఆర్ఈ, జీ మ్యాట్ పరీక్షలపైన కూడా విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వాలన్న సీఎం ఇంతకుముందులా కాకుండా ఫీజురీయింబర్స్ మెంట్, వసతి దీవెనలను ఒక పిల్లాడికే పరిమితం చేయడంలేదు, ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నారో, అంతమందికీ విద్యాదీవెన, వసతి దీవెన ఇస్తున్నాం. ఇంతకుముందు చదివించే స్తోమత లేక, చాలామంది అబ్బాయి చదువుకుంటే చాలు అని.. అమ్మాయిలను పై చదువులకు పంపలేని పరిస్థితులు ఉండేవి, అలాంటి పరిస్థితులను పూర్తిగా తీసేయడానికి ఇంట్లో ఉన్న పిల్లలు అందరికీ కూడా విద్యాదీవెన, వసతి దీవెన వర్తింపు చేస్తున్నాం. రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల్లో అమ్మాయిలు చదువులకు దూరమవుతున్నారు. వీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారిలో చైతన్యం తీసుకురావాలి, కర్నూలు పశ్చిమ ప్రాంతం, చిత్తూరు, ప్రకాశం జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్న ఉత్తమ యూనివర్సిటీలుగా... రాష్ట్రంలో 4-5 యూనివర్శిటీలను ఎంపిక చేసుకుని, దేశంలో ఉత్తమ యూనివర్శిటీల స్థాయికి తీసుకెళ్లాలని సీఎం ఆదేశం దీన్ని ఒక లక్ష్యంగా తీసుకుని ముందడుగులు వేయాలని సీఎం ఆదేశం. పట్టభద్రులకు తప్పనిసరిగా 10 నెలల ఇంటర్న్‌షిప్. కోర్సులో భాగంగా వీరికి ఇంటర్న్‌షిప్. మూడు విడతల్లో ఇంటర్న్‌షిప్. మొదటి ఏడాది 2 నెలలు, రెండో ఏడాది 2 నెలలు, మూడో ఏడాది 6 నెలల ఇంటర్న్‌షిప్. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న దాదాపు 30 నైపుణ్యకాలేజీల్లో కూడా ఇంటర్న్‌షిప్ కోసం ఏర్పాట్లు చేయాలన్న ప్రతి నియోజకవర్గంలో కూడా ఒక డిగ్రీ కాలేజీ ఉండాలి నియోజకవర్గంలో ఉన్న జూనియర్ కాలేజీని డిగ్రీకాలేజీ స్థాయికి తీసుకెళ్లాలి

దీనికోసం నాడు - నేడు కింద ఈ పనులు చేపట్టాలి

**అత్యుత్తమంగా డిగ్రీ విద్య..**

ఈ కాలేజీలను అత్యుత్తమంగా తీర్చిదిద్దడానికి ఒక వ్యవస్థను తీసుకురావాలి, చదువులు ఏదోరకంగా సాగితే చాలు అన్నవాళ్లు డిగ్రీ కోర్సులను ఎంచుకునే భావన ఇవాళ దేశంలో ఉంది. కానీ విదేశాల్లో డిగ్రీ అన్నది చాలా అత్యుత్తమ కోర్సుగా భావిస్తారు మన రాష్ట్రంలో కూడా డిగ్రీకోర్సులను సమర్థవంతంగా తీసుకురావాలి, ఇప్పుడున్న డిగ్రీకాలేజీలను ఆ స్థాయిలో అభివృద్ధి చేయాలి మన ఆంధ్రప్రదేశ్‌లో డిగ్రీకాలేజీలో జాయిన్ అయ్యారంటే... ఆ విద్యార్థికి మంచి విజ్ఞానం రావాలి

డిగ్రీ విద్య - ప్రత్యేక యూనివర్సిటీ పరిధిలో..

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ డిగ్రీకాలేజీలను జేఎన్టీయూ తరహాలో ఒక ప్రత్యేక యూనివర్శిటీ లాంటి వ్యవస్థ కిందకు తీసుకురావాలి ఇందులో మంచి పరిజ్ఞానం ఉన్నవారిని ప్రతిపాదిత వ్యవస్థకు నేతృత్వం వహించేలా చూడాలి డిగ్రీ కోర్సులకు విలువను జోడించండి దేశంలో డిగ్రీ చదవాలనుకుంటే ఏపీకి రావాలని అనుకునేట్టుగా ఉండాలి ఏపీలో డిగ్రీలు చదివితే.. మంచి జీతాలు వచ్చే పరిస్థితిని తీసుకురావాలి

**బోధన సిబ్బంది భర్తీకి గ్రీన్ సిగ్నల్..**

టీచింగ్ ఫ్యాకల్టీలో ఎక్కడ ఖాళీలు ఉన్నా వెంటనే భర్తీచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి టీచింగ్ స్టాఫ్ నియామకంలో ఎక్కడా సిఫార్సులకు తావు ఉండకూడదు ఇక్కడ రాజీపడితే విద్యార్థులకు తీవ్ర నష్టం ఏర్పడుతుంది. సమర్థులైన వారిని, ప్రతిభ ఉన్నవారిని టీచింగ్ స్టాఫ్‌గా తీసుకోవాలి వారికీ పరీక్షలు నిర్వహించి... ఎంపిక చేయాలి టీచింగ్ స్టాఫ్ కమ్యూనికేషన్ల నైపుణ్యాన్నికూడా పరిశీలించాలి. యూనివర్శిటీల్లో క్రమశిక్షణ, పారదర్శకత అత్యంత ముఖ్యమైనవి.

ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలను వీలైనంత త్వరగా పూర్తిచేయాలి: అధికారులకు సీఎం ఆదేశం. ఈ సమీక్షా సమావేశానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ, సీఎస్ సమీర్ శర్మ, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె శ్యామలరావు, ఏపీ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్, ఆర్‌జీయూకెటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె సి రెడ్డి, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె హేమ చంద్రారెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## 'దిశ చట్టంతోనే రమ్య కుటుంబానికి న్యాయం జరిగింది'

పోలీసులు అరెస్ట్ చేయడంతో పాటు వారం రోజుల్లో ఛార్జ్ షీటు వేశారని తెలిపారు. 8 నెలల వ్యవధిలో తీర్పు వచ్చిందని, రమ్య కేసులో తీర్పుపై దిశ చటం ప్రభావం ఎంతైనా ఉందన్నారు. 'ఆడ పిల్లలు ఇబ్బంది పడకూడదని సీఎం జగన్‌మోహన్ రెడ్డి దిశ యాప్ తీసుకువచ్చారు.. దిశ చట్టం పెండింగులో ఉన్నప్పటికీ పోలీసులకు కావాల్సిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేశారని' చెప్పారు. దిశ చట్టంతోనే రమ్య కుటుంబానికి న్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు దిశ చట్టంపై హేళన మానుకోవాలని హితవు పలికారు.

## వచ్చే సాంకేతిక విప్లవానికి నాయకత్వం భారత్‌దే..

అభివృద్ధికి భారీగా పెట్టుబడులు, ఆరు లక్షల గ్రామాలను బ్రాడ్‌బ్యాండ్‌తో అనుసంధానం చేయడం వంటి చర్యలతో భారత్.. తదుపరి సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించే దిశగా పయనిస్తోందన్నారు. రానున్న ఐదేళ్లలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం రికార్డు స్థాయి వృద్ధి సాధిస్తుందని అంచనా వేశారు. 10 బిలియన్ డాలర్ల వ్యయంతో ఇటీవల ప్రకటించిన 'సెమీకాన్ ఇండియా ప్రోగ్రామ్'.. సెమీకండక్టర్స్, డిజైన్స్, డిస్‌ప్లేల తయారీలో పెట్టుబడి పెట్టే కంపెనీలకు ఆర్థిక తోడ్పాటు అందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. '21వ శతాబ్దపు సాంకేతికత అవసరాలు తీర్చేలా భారత్ నిపుణులను తయారుచేస్తోంది. ప్రపంచంలోని సెమీకండక్టర్ డిజైన్ ఇంజినీర్‌లలో దాదాపు 20 శాతం మంది భారత్‌లోనే ఉన్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థతో దేశం బలమైన ఆర్థిక వృద్ధి దిశగా పయనిస్తోంది. స్థానికంగా సులభతర వ్యాపారాన్ని మెరుగుపరిచేందుకు విస్తృత సంస్కరణలు చేపట్టాం. భారత్‌లో తయారీ రంగాన్ని మార్చేందుకు అనేక చర్యలు తీసుకున్నాం. ప్రపంచమంతా మహమ్మారితో పోరాడుతున్న సమయంలో భారత్.. దేశవాసులతోపాటు ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరిచే చర్యలు తీసుకుంది. సాంకేతికత, సవాళ్లను స్వీకరించే విషయంలో భారత్‌కు ఆసక్తి ఉంది. ఈ దిశగా సాధ్యమైనంత వరకు వ్యాపార అనుకూల వాతావరణం సృష్టిస్తున్నాం' అని ప్రధాని అన్నారు.

# మా ప్రభుత్వం వచ్చాకే మహిళలకు మరింత మేలు

## - నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఉద్ఘాటించారు
## - చైర్ పర్సన్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో సున్నా వడ్డీ చెక్కులు ఘనంగా పంపిణీ



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : మహిళలను మోసం చేయడంలో చంద్రబాబునాయుడు ముందు ఉండేవారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో కేవలం సున్నా వడ్డీకి సంబంధించిన డబ్బు 6 కోట్ల రూపాయలు ఇప్పటివరకు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. అమ్మ ఒడి కి సంబంధించి నర్సీపట్నం మున్సిపాలిటీలో సుమారు 100 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పంపిణీ చేశారన్నారు. శుక్రవారం మినీ స్టేడియం లో 0 వడ్డీ పంపిణీ కార్యక్రమాన్ని నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మెప్మా పిడి సరోజిని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి తమరాన అప్పలనాయుడు పలువురు కౌన్సిలర్లు వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముందుగా స్టేడియంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఆదిలక్ష్మి కూడా తన ప్రసంగంలో టిడిపి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మహిళలందరూ మరోమారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు.




# సింహాచలం అప్పన్న అన్నప్రసాదానికి రూ. 5 లక్ష విరాళం



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహా లక్ష్మీ నరసింహ స్వామివారి నిత్య అన్నదాన పథకం నకు విశాఖ గాజువాక ప్రాంతం ఎంవి. బాటిక్ హొటల్ అధినేత నారాయణ శెట్టి మురళీకృష్ణ వసంత కుమారి దంపతులు తమ పేరు న అన్నదానం చేయ వలసిందిగా రూ: 5 లక్షలు చెక్ రూపేనా ఆలయ ఈవో ఎంవి సూర్య కళ కు శుక్రవారం అందించారు ఈ దంపతులకు స్వామివారి దర్శనం వేద పండితులచే ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదా లను అందజేశారు.

# చందన ఏర్పాట్లను పరిశీలించిన విశాఖ జడ్జీ ల బృందం



సింహాచలం (విజయ భాను న్యూస్) : మే 3 న జరగబోయే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి నిజరూప దర్శనం కు సంబంధించి ఏర్పాట్లను శుక్రవారం సాయంకాలం విశాఖపట్నం డిస్ట్రిక్ట్ జడ్జి మరియు తదితర జడ్జి ల బృందము ఏర్పాట్లను పరి శీలించి ఆలయ ఈవో ఎం.వి సూర్యకళ కు తగు సూచ నలు సలహాలు అందించారు.

# నేడు శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ నెల పండుగ

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ మహొత్సవాలు మార్చి 30 నుంచి ఏప్రిల్ 2వరకు ఘనంగా నిర్వహించిన నేపథ్యంలో ఈనెల 30 (శనివారం) నెల పండుగ ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మైలపల్లి. లక్ష్మణ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 30. అనగా ఈ రోజు శనివారం బస్టాండ్ వద్ద నున్న అమ్మవారి చదురు పట్టు నుంచి పులి వేషాలు,తీన్ మార్ డప్పులు,నేల వేషాలు,బాణసంచా కాల్పులతో పురప్రజలతో ఊరేగింపుగా ఆలయంలోకి వెళ్ళి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం 4గంటలకు నూకాలమ్మ ఆలయం నుంచి పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందనీ తెలిపారు. సాయంత్రం 6గంటలకు గంటస్థంబం వద్ద బాణసంచా,నేలవేషాలు ప్రదర్శన ఉన్నట్లు చెప్పారు. రాత్రి 7గంటలకు గంటస్థంబం స్టేజీ వద్ద దాతలకు,సహాయ సహకారాలు అందించిన అధికారులుకు,ఉత్సవ కమిటీ సభ్యులుకు ఉత్సవ కమిటీ వారిచే సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు..రాత్రి 8గంటలకు గంటస్థంబం స్టేజీ వద్ద ఉత్సవ కమిటీ ధన సహాయంతో రేలారే రేలా, మిమిక్రి, ఆర్కెస్ట్రా తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధికారి కీర్తి శ్రీనివాసరావు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు మైలపిల్లి లక్ష్మణరావు, కార్యదర్శి కనకల అప్పలనాయుడు ,కోశాధికారి పాసి మధుసూధనరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసుపిల్లి ఎల్లాజీరావు, కో ఆర్డినేటర్ వాడమొదలు. జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిన ఘోర ప్రమాదం



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ కూడలి వద్ద ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ట్రాక్టర్ బోల్తా పడి దక్షిణంగా బయటపడ్డ డ్రైవర్ అలాగే రహదారిలో రాకపోకలు సాగిస్తుంది ఇటువంటి వాహనచోదకులు పాదచారులు సురక్షితంగా బయటపడ్డ మని ఊపిరిపీల్చుకున్న ట్రాక్టర్ డ్రైవర్ కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం హుటాహుటిన లారీల తో ట్రాక్టర్ తో టీను సైడ్ చేసి కళ్ళకు అంతరాయం లేకుండా లైన్ క్లియర్ చేశారు.

# తట్టవలస పొడు భూమి బాధిత గిరిజనులకు

## న్యాయం చేయండి : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అల్లూరి సీతారామరాజు జిల్లా.(విజయభాను) (పాడేరు )పరిధిలో గలఅరకు నియోజక వర్గ అనంతగిరి మండలం, కాశీ పట్నం పంచాయితీ తట్ట వలస గ్రామానికి చెందిన నలబై కుటుంబాలు పొడు వ్యవ సాయం చేస్తున్నరు. తాము ఎదుర్కొం టున్నా సమస్య లను పరిష్కరిం చాలని కోరుతూ అరకు నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకు వచ్చారు.దీని స్పందించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్. బాధితకుటుంబాలతో కలిసి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లి .అక్కడే ఉన్న పిఓ తదితర అధికారులకు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కు వివరిస్తూ తట్టవలసగ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాలకుచెందిన100 ఎకరాల పొడు భూములను మండపర్తి గ్రామ వాసులు భూ అక్రమణ చేసారని,దని తిరిగి వీరికి న్యాయ పరంగా విచారించి అప్పగించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. ఏ సమస్యలు ఉన్న నాదృష్టికి తీసుకు రావాలని అన్నారు.

మీ వేనంటి ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో టిడిపి మండల జిల్లా కార్యవర్గ సభ్యులు జోగులు, వైస్ ప్రెసిడెంట్ రమేష్, అచ్చిబాబు, తాంగుల మహేష్, మురళి తట్టవలస గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన పెదకోడాపల్లి, కిముడుపల్లి ప్రధాన రహదారి

## - పట్టించుకోని ప్రభుత్వ అధికారులు - రోడ్డు నిర్మాణం చేపట్టాలి
## - ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఆనంద్



అల్లూరి సీతారామరాజు జిల్లా. (విజయభాను) : పెద బయలు, మండలం పెదకోడా పల్లి , కిముడుపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వనంగా మారిం దని, ప్రభుత్వ అధికారులు వెంటనే చొరవ తీసుకోని రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని. ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఈ రోడ్డు మార్గంలో వెళ్లే వాహన దారులు అందరూ రోడ్డు బాగోలేక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అలాగే జి మడుగుల మండలం, మద్దిగురువు, గోమంగి, లక్ష్మిపేట, పెదబయలు, ముంచ%శి%గిపుట్టు వెళ్లే వారందరు ఈ రోడ్డు మార్గంలోనే నిత్యం ప్రయానిస్తున్నారని,అత్యవసర పరిస్థితులో 108 వాహనం కూడా రావడానికి ఇబ్బంది గా ఉందని ,గర్భిణులకు సమయానికి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకుని వెళ్ళడానికి ప్రయాస పడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ఏజెన్సీలో ఉన్న గ్రామాలో నివసిస్తున్న ప్రజలకు చీకటి బ్రతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.కనీస రోడ్డు సౌకర్యం కల్పించండి మహా ప్రభో అంటూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూమని అయిన కనికరం లేదని అన్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ న్నామన్నారు.

# వైభవంగా శిరిడిసాయి ఆలయ వార్షికోత్సవం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పాత నగరం బైరాగి మఠం శ్రీ సౌత్ శిరిడి సాయిబాబా మందిరం కమిటీ వారి ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా దేవాలయం 24 వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంగళ ధ్వని వేద మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయ రీతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి హనుమాన్ చాలీసా సామూహిక సంకీర్తన మహిళలచే శ్రీ లలితా సహస్రనామం శ్రీ విష్ణు సహస్రనామం సామూహిక పారాయణ శిరిడి సాయి భజన దివ్య హారతులు నిర్వహించారు ఈరోజు ముగింపు ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ చేశారు పరిసర ప్రాంత వాసులు భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారు బాబా వారిని దర్శించుకున్నారు సుమారు 2000 మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఆలయ అధ్యక్షులు జి నూకయ్యశెట్టి ఆలయ కార్యదర్శి సిహెచ్ కృష్ణమూర్తి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హొమం



అన్నవరం (విజయభాను న్యూస్: కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హొమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్య క్రమాలను చల్లపల్లి. ప్రసాద్ శర్మ, చిట్టెం.వాసు,కూచిభట్ల.ప్రసాద్,చిట్టెం.నగేష్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామ స్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు

# విజయభాను

## సంపాదకీయం

### సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాభిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయిం చారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పం డితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసించేవారు.అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్ధోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు.

1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాదు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.

## భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పి.సుందర్ సింగ్



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలీ బార్ అసోసియేషన్ కు శుక్రవారం జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడు గా పి సుందర్ సింగ్, ఉపాధ్యక్షులు గా బమ్మిడి సూర్యనారాయణ, కార్యదర్శి గా పి ఎస్ ఎల్ కె భరద్వాజ్, సహాయ కార్యదర్శి గా ఎ. వర్మరాజు, కోశాదికారిగా డి.కనక మహాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు గా ఆర్ కరుణా కర్ ,బి అప్పలరాజు,బి అరుణ కుమారి ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎస్.సురేష్ రెడ్డి తెలిపారు.

## 'దిశ' స్ఫూర్తితో దర్యాప్తులో సమర్థవంతంగా వ్యవహరించారు

### రమ్య హత్య కేసులో సంచలన తీర్పు.. సీఎం జగన్ ట్వీట్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇంజినీరింగ్ విద్యార్థిని రమ్య హత్యకేసులో గుంటూరు కోర్టు ఇచ్చిన తీర్పుపట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'దిశ' స్ఫూర్తితో ఈ కేసు దర్యాప్తులో సమర్థవంతంగా వ్యవహరించిన పోలీసులను, ప్రాసిక్యూషన్ న్యాయవాదిని సీఎం అభినందించారు. మహిళల రక్షణ, భద్రత పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని ఈ కేసు చాటిచెప్పిం దన్నారు. మహిళలు, యువతులు, బాలికలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారికి ఈ కోర్టు తీర్పు గట్టి సందేశాన్ని పంపిందని సీఎం వ్యాఖ్యానించారు. నేరాల నిరోధంలో, దురదృష్టవశాత్తూ జరిగే నేరాల దర్యాప్తులో పోలీసులు ఇదే స్ఫూర్తితో పనిచేసి మహిళల భద్రత, రక్షణలకు పెద్దపీట వేయాలన్నారు. దర్యాప్తులో, విచారణలో ఉన్న ఈ తరహా కేసుల సత్వర పరిష్కారం కోసం ఇదే చిత్తశుద్ధితో పనిచేసి, దోషులకు కఠినంగా శిక్షలు పడేలా కృషిచేయా లన్నారు. "విద్యార్థిని రమ్య హత్య కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నాను. ఈ కేసు విషయంలో వేగంగా దర్యాప్తు పూర్తిచేసి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ శాఖకు అభినందనలు" అని సీఎం ట్విట్టర్‌లో పేర్కొన్నారు. గుంటూరులో గత ఏడాది ఆగస్టు 15న జరిగిన బీటెక్ విద్యార్థిని నల్లపు రమ్య (20) హత్య కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడు శశికృష్ణకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. సుదీర్ఘ వాదనల తర్వాత కోర్టు ఉరిశిక్ష విధించింది.

రమ్య కుటుంబాన్ని ఆదుకున్న ప్రభుత్వం

హత్య జరిగిన రెండోరోజే సీఎం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా రూ.పది లక్షల్ని రమ్య తల్లి జ్యోతికి అప్పటి హెూంమంత్రి సుచరిత అందించారు. ఆ కుటుంబానికి మూడునెలలపాటు నిత్యావసరాలకు నగదు ఇచ్చారు. అదేనెల 20వ తేదీకల్లా రమ్య తల్లికి నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద గుంటూరులో ఇంటిస్థలం పట్టా ఇచ్చారు. అనంతరం ప్రభుత్వం మరో రూ.8,25,000 అందజేసింది. ఇంటి నిర్మాణానికి రూ.1.8 లక్షలు ఇచ్చింది. రమ్య సోదరి మౌనికకు సెప్టెంబర్ 16న రెవెన్యూ విభాగంలో ఉద్యోగం ఇచ్చింది. ఆమె ఐదేళ్లలోగా డిగ్రీ పూర్తిచేసుకునే అవకాశం కల్పించారు.

## పదవతరగతి పేపర్ లీక్ వార్తలు బోగస్

మేలు జరిగేలా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏ మంచి కార్యం తలపెట్టినా ఈ దుష్టచతుష్టయం అడ్డుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలబడుతుంటే దుష్ప్రచారం మొదలు పెడుతుందన్నారు. చివరికి నాడు నేడు, ఇంగ్లీషు మీడియం, సిబిఎస్సి సిలబస్ ప్రవేశపెట్టడం ద్వారా పేదలకు విద్యార్థులకు మంచి జరుగుతుంటే దాన్ని కూడా అడ్డుకోవాలని చూస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోఎవరు అడ్డుపడినా సంక్షేమం ఆగదని, ప్రజలకు మంచి చేసే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని సీఎం జగన్ స్పష్టం చేశారని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేదల ఇళ్ల కోసం 71,811 ఎకరాల్ని కేటాయించిందని చెప్పారు. 15.60 లక్షల ఇళ్ల నిర్మాణంతో పాటు మరో 3.03 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని గుర్తు చేశారు. వీటితో పాటు 2.60 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణం జరుగుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో రోగుల అవసరాలకు సరిపడా ఔషధాలు, వైద్య పరికరాలు జగన్ ప్రభుత్వం సమృద్ధిగా అందుబాటులో ఉంచిందని తెలిపారు.ఇప్పటివరకు మందులు, సర్జికల్స్ కోసం రూ.2,250 కోట్లు వెచ్చించిందని వెల్లడించారు. దీంతోపాటు గత ప్రభుత్వ బకాయిలు రూ.160 ంకోట్లను సైతం చెల్లించిందని పేర్కొన్నారు.

రాయలసీమ ప్రాంతాన్ని, కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఓర్వకల్లు వద్ద 9,800 ఎకరాల్లో మెగా ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ఇక్కడ ఏర్పాటవుతున్న ఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఇప్పటికే అనేక కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయని చెప్పారు.

## కవి సమయం

### యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరి చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో


... కవితా రచన
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి : అమావాస్య రా.1.10; అశ్విని రా.7.47; ప.వ.3.37 ల 5.17.

శనివారం 30-04-2022

a **మేషం** : విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పు దారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పుటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకు తనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవు తారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. k **మీనం** :దైవ పుణ్య కార్య క్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి.



## అన్వేషకులు

### సంకీర్తన

లోకం శోకమయం అని గుర్తించిన బుద్ధుడు, దాన్ని తొలగించేందుకు మార్గాన్వేషణ సాగించాడు. దుఃఖం చీకటిలాంటిది. దూషించినా, శపించినా, పోట్లాడినా అది పోదు. చిరుదివ్వె వెలిగిస్తేనే అంథకారం తొలగుతుంది. కాంతికి రణాలే లోకాన్ని సంతోషంతో నింపుతాయి.

అన్ని దుఃఖాలకు మూలకారణం కోరికలని బుద్ధుడు కనుగొన్నాడు. చుట్టుముట్టిన కాంక్షల కారుచీకటి తొలగేలా, మానవాళికి దివ్యమైన మార్గం చూపే దివ్వెను వెలిగించాడు. స్వార్థం, అహంకారం ఉన్నచోట శాంతి అనేకాంతి కిరణానికి చోటు వుండదు. లోకానికి దారిచూపిన మహాత్ములందరూ, ముందుగా తమలోని తిమిరంతో సమరం చేసినవారే. బుద్ధుడిలా కఠోరదీక్ష వహించి, మార్గాన్వేషకులుగా మారినవారే. వారు లోకం సుఖసంతోషాల కోసం తమ సుఖాల్ని వదులుకున్నారు. ప్రకృతి ధర్మాల్ని అసాంతం పరిశీలించారు. చావు పుట్టుకల గుట్టు తెలుసుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడు 'గీత' ద్వారా అందించిన సందేశం అదే. ఆధునిక యుగంలో స్వామి రామతీర్థ ఇచ్చిన సమాధానం అదే!

రామతీర్థ రుషీకేశ్‌లో ఉన్నప్పటి సంఘటన ఇది. ఒకరోజు ఆయన బంధువు దుఃఖిస్తూ అక్కడికి వెళ్లాడు. ఆయన ప్రశ్నార్థకంగా చూశారు. ఇంకేముంది నాయనా! అంతా అయిపోయింది. మీ గ్రామం మురళీవాలాలో వుండే నీ కుమారుడు చనిపోయాడు' అన్నాడా బంధువు.

స్వామిలో ఎలాంటి చలనం కనిపించలేదు. 'గాలి వీస్తుంటుంది. నీరు ప్రవహిస్తుంటుంది. అవి ఎంత సహజమో, చావు పుట్టుకలు సైతం అంతే. ఈ సహజ పరిణామానికి నువ్వుగాని, నేను గాని విలపించడం ఎందుకు' అని ప్రశ్నించి ఆయన తిరిగి ధ్యానంలోకి వెళ్లిపోయారు. ప్రకృతి పరమ రహస్యాన్ని విజ్ఞాన శాస్త్రవేత్తలా, ఆధ్యాత్మిక తత్వవేత్తా తెలుసుకోగలడని ఆయన నిరూపించారు.

జపాన్, ఇంగ్లాండ్, ఈజిప్ట్, అమెరికా దేశాల్లో పర్యటిస్తూ రామతీర్థ సత్యాన్వేషణ కొనసాగించారు. 'కార్యసిద్ధి కావాలంటే ముందుగా మనసు చైతన్యవంతం కావాలి. నిరంతర నదీ ప్రవాహంలా అది మారాలి' అని ఆయన తేటతెల్లం చేశారు.

సత్యాన్వేషకులకు తరచుగా గురువులు తారసపడతారు. 'అందరికంటే నేనే గొప్ప, ఎవరి నుంచి ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని భావించేవారికి ఎక్కడా గురువు లభించడు. జీవితానుభవాలతో పండిపోయిన వృద్ధుల్లో పలువురు 'తెలుసుకోవాల్సింది చాలా ఉంది' అనే సత్యాన్ని గ్రహిస్తారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ బాల్యం నుంచే కవితలు రాసేవారు. ప్రకృతిని మనోహరంగా వర్ణించేవారు. ఓ రోజు ఓ బంధువు 'నీ భాష బాగుంటుంది. నీ కవిత్వం వినడానికి ఇంపుగా వుంటుంది. అందులోని భావాల్ని నువ్వు అనుభవాల్ని బట్టి రాస్తున్నావా, లేక కల్పనలా' అని సూటిగా ప్రశ్నించాడు. అవన్నీ కల్పనలు కావడంతో, ఠాగూర్ సమాధానం ఇవ్వలేదు. ఆ బంధువు ఒక నవ్వు నవ్వి వెళ్లిపోయాడు. ఆ తరువాత ఒకనాటి సాయంత్రం ఠాగూర్ సముద్రతీరానికి షికారుకెళ్లారు. అక్కడ సూర్యుడు సముద్రజలాల్లో తళతళలాడుతూ ప్రతిఫలిస్తున్నాడు.

సముద్రం ఇవతల ఉన్న ఒక గుంటలోని నీటిలోనూ సూర్యకిరణాల కాంతి పడటాన్ని ఆయన చూశారు. 'నా అన్వేషణ ఫలించింది. పరమేశ్వరుడి ప్రతిబింబాన్ని ప్రతిచోటా దర్శించవచ్చు అనే సత్యం గ్రహించాను' అనుకుంటూ తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. ఆనాటినుంచి ఠాగూర్ రాసిన కవితల్లో ప్రకృతి వర్ణనతో పాటు దైవతత్వం ప్రతిఫలించడం మొదలైంది.

ఇదే సత్యం భాగవతం వంటి పురాణగాథల్లోనూ కనిపిస్తుంది. మహర్షులు తమ ఆధ్యాత్మిక అనుభవాల్ని, అన్వేషణ ఫలితాల్ని పురాణాల రూపంలో వెల్లడించారు. అనంతర కాలంలో, ఆధునిక మేధావులు మళ్లీ అన్వేషణ సాగించడం ద్వారా అవే సత్యాల్ని తిరిగి ఆవిష్కరించారు!

# రోడ్డు పనులకు అడ్డుపడం



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం డౌనూరు సెగ్మెంట్ పంచాయితీ పరిధిలో గల రెల్లలాపాలెం గ్రామానికి రోడ్డు మంజూరు అయింది. అయితే సంవత్సరాలు గడుస్తున్నా...

ఈ రోడ్డు పనులను కొంతమంది కావాలనే అడ్డుకోవడం, జిరాయితి రైతు పట్టా భూమి కావడంతో భూమి గల వారు రోడ్డు వేయడానికి వీల్లేదని అడ్డుపడ్డారు.

దాని గురించి శుక్రవారం మర్రిపాలెం గ్రామంలో విఆర్వో సుజాత, స్థానిక సర్పంచ్‌లు పొట్టిక భవానీ, రావుల వెంకటలక్ష్మి, బూత్ కన్వీనర్ పొట్టిక పోతురాజు, వీఆర్పీ సింహాచలం, దోంద ప్రసాద్, చిన్నారావు, లక్ష్మణరావు కాంతమ్మ, ఇరువర్గాల వారిని కూర్చోబెట్టి, అలాగే రేల్లలాపాలెం గ్రామస్తులు అందరు కలిసి కుర్చొని భూ దాతలైన పాలోజి వెంకటరమణ, బిత్తారి బులోకమ్మ గార్లను అందరు కలిసి వారితో మాట్లాడి ఒప్పించి, మెప్పించి రోడ్డు సౌకర్యం తోడ్పాటుకు ఒప్పందం కుదుర్చుకొని అంగీకరిస్తున్నట్లుగా రాత పుర్వకంగా రాజీ పత్రాలు భూదాతలకు ఇచ్చారు.

ఆయా గ్రామస్తుల రోడ్డు సమస్య గురించి వచ్చి మాట్లాడిన ప్రతి ఒక్కరికీ రేల్లలాపాలెం గ్రామస్తులు తరుపున ప్రత్యేక ధన్యావాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర యాదవ్



గాజువాక (విజయభాను న్యూస్): వైఎస్ఆర్‌స పి యువజన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తుళ్ళి చంద్ర శేఖర్ యాదవ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను పైడి అగ్రహారం హెలిప్యాడ్ దగ్గర మర్యాదపూర్వకంగా సత్కరించి కలవడం జరిగింది. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మన మేనిఫెస్టో గడపగడపకు ప్రజలకు చేరువగా ఉండి టిడిపి ప్రతిపక్షాలను చిత్తు చిత్తుగా ఓడించేలా కష్టపడి పని చేయాలని ఆదేశించడం జరిగిందని డాక్టర్ తుళ్ళి చంద్రశేఖరయాదవ్ తెలిపారు.

## కంటెంట్ క్రియేటర్లు 2025 నాటికి రూ. 3,500 కోట్లు సంపాదించడానికి సహాయపడనున్న మోజ్

విశాఖపట్నం: భారతదేశపు నంబర్ వన్ షార్ట్ వీడియో యాప్ మోజ్, 'మోజ్ ఫర్ క్రియేటర్స్' కార్యక్రమం ద్వారా రూ. 3,500 కోట్ల (450 మిలియన్ డాలర్లకు పైగా) క్రియేటర్లకు సంపాదన వచ్చేలా తన ప్రణాళికలను ఈ రోజు ప్రకటించింది. ఈ కార్యక్రమం మోజ్ యొక్క ఫ్లాగ్ షిప్ క్రియేటర్ చొరవ. ఇది మోజ్ క్రియేటర్లకు వారి ప్రయాణంలో వివిధ దశల్లో వేగంగా ఎదిగేందుకు ఒక మార్గాన్ని నిర్మిస్తుంది. ఈ కార్యక్రమాలతో మోజ్ క్రియేటర్లు వివిధ శైలులు మరియు భాషలలో బలమైన ప్రభావశీలురుగా ఎదగడానికి దోహదపడతాయి. ఇంకా, క్రియేటర్ల సంఖ్య విస్తరిస్తున్నప్పుడు, మోజ్ ఫర్ క్రియేటర్స్ మోజ్ మాడ్‌హౌస్, మోజ్ డే అవుట్స్, టాక్ షోలు, మోజ్ ఆన్ వీల్స్, అంబాసిడర్ ప్రోగ్రామ్స్, నైట్ అవుట్స్ వంటి ప్రత్యేకమైన కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా క్రియేటర్ల పరిధిని పెంచడంలో సహాయపడుతుంది. క్రియేటర్ల విషయంలో మోజ్ విజన్ గురించి షేర్‌చాట్, మోజ్‌ల సీఈవో, సహ వ్యవస్థాపకుడు అంకుష్ సచ్‌దేవా మాట్లాడుతూ, "మా క్రియేటర్లే మోజ్ హృదయం మరియు ఆత్మ. వారిని ప్రోత్సహించడం, వారి ప్రతిభను ఉత్సవంలా చేసుకోవడం మా నిరంతర ప్రయత్నం అని చెప్పారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ ద్వారంపూడి




అన్నవరం(విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారా యణ స్వామివార్ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ ద్వారంపూడి.భాస్కర్ రెడ్డి దంపతులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

దర్శనం అనంతరం వేద పండి తులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం ను అందజేశారు.

### దేవరపల్లి గ్రామస్తులు 30 కుటుంబాలు

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు

రావాలి కాంగ్రెస్ కావాలి కాంగ్రెస్ అంటున్న ప్రజలు



అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ (విజయభాను న్యూస్) : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అరకులోయ మండలం బస్కి పంచాయతీ దేవరపల్లి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ కమిటీ మరియు అరకు పార్లమెంట్ డిస్టిక్ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించి. వంతాల కోండలరావు వార్డు మెంబర్., గోల్లోరి వెంకటరావు, వంతాల దొంబు,కొర్ర చిరంజీవి, పాంగి ఉటబాబు, పాంగి అశోక్,గోల్లోరి క్రిష్ణ, కిల్లో రఘురాం, పాడి ప్రసాద్ రావు, పాంగి దుక్కు,శోభ జగబందు,శోభ మోసియ, కిల్లో గోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వీరితో పాటు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.రాబోయే రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే గిరిజనులకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా నాయకురాలు పాచిపెంట శాంత కుమారి కార్యకర్తలతో చర్చించు కోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అరకు వేలి మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శెట్టి భగత్రం, డంబ్రిగుడ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కిల్లో జగన్నాథం కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు శ్రీమతి గొల్లోరీ పద్మ. మహిళా నాయకురాలుగోల్లోరి కొండమ్మ. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కిలో పరశురాం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మజ్జిఅద్దు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులకు ఇటుకలు ధర గురించి గుత్తేదారులు తో అనంతగిరి తహసీల్దార్ వెంకట వర ప్రసాద్ సమావేశం



అనంతగిరి (విజయభాను న్యూస్) : శుక్రవారం , నాడు నేడు పనుల నిమిత్తం ఇటుకలు ధరల గురించి,.ఇటుకలు తయారు చేసే గుత్తేదారులతో చిలకల గెడ్డ పంచాయతీకార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి నాడునేడు పనుల కోసం ఇటుకలను ఖరీదు రేట్లుపై చర్చించినట్టు తహసీల్దార్ తెలిపారు తహశీల్దార్ తో పాటు

వీఆర్వో శంకర్రావు కాశీపట్నం వీఆర్వో మానవత, ఇటుకలు బట్టి గుత్తేదారులు పాల్గొన్నారు.

# అవంతీలో వర్క్‌షాప్

భీమునిపట్నం : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో , మెకానికల్ మెకానికల్ విభాగంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా ఏసీలో వర్కింగ్ ఎలా జరుగుతుంది దాని యొక్క అవగాహన . స్టూడెంట్స్ అందరూ కూడా వర్కింగ్ ఎలా ఉంది దీనికి సంబంధించిన ఉపయోగాలు తెలిపారు.

ఇది మూడు రోజులు నిర్వ హించనున్నారు మూడు వందలు స్టూడెంట్స్ ఇందులో పాటిస్పేట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజీ ప్రిన్సిపల్. ఎస్వియన్.గణేష్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఏ.అర్జున్‌రావు, మెకానికల్ విభాగాధిపతి లక్ష్మీ శ్రామిక మరియు అధ్యాపకులు పాల్గొన్నారు .

# అనారోగ్యంతోనే విధులకు కలెక్టర్..?

### ప్రజాసేవకే అంకిత మవుతున్న అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



అల్లూరి సీతారామరాజు(విజయభాను) (పాడేరు) జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు గత వారం రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న సంగతి పాఠకులకు తెలిసిందే! అయినా తన అనారోగ్య సమస్యపక్కన పెట్టి గిరిజనులకు సేవా చేయాలనే దృక్పథంతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా వైద్యసేవలు పొందుతూనే మరో వైపు విధులకు హాజరవుతున్నారు. గతవారం మోదకొండమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్లపై ఐ.టి.డి.ఎ కార్యా లయంలో నిర్వహించిన సమావేశానికి అనారోగ్యంతోనే హాజరయ్యారు. అలాగే శుక్రవారం కేంద్ర కార్య దర్శి ఏజెన్సీ పర్యటనలో కూడా ఆయన ఆమెతోపాటు పర్యటనకు సిద్ధమై బయలుదేరి వెళ్ళాల్సివచ్చింది. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించి నప్పటికి అదేమి పట్టించుకోకుండా సమస్యలు తెలుసు కునేందుకు ప్రయణమవుతున్నారు. కొంతమంది అధికారులు చెప్తునప్పటికి కాదని ముందుకు పోతున్నారు. ఇందుకు శుక్రవారం కేంద్రకార్యదర్శి పర్యటనే నిదర్శనం. చేతికి సెలెన్ బాటిల్ ఎక్కించుకొనేదాని చూసిన గిరిజనుల అవాక్క య్యారు. ఇదేమిటి బాగులేక పోతున్నప్పటికి విధులకు కలెక్టర్ రావడమా..?గిరిజనుల అభ్యున్నతి కోసం ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా గిరిజనులకు సేవా చేయడమనేది మన అదృష్టమని ఒకరినొకరు చెప్పుకొనే సందర్భం వచ్చింది. ఇటువంటి అధికారులు ఉండడం గిరిజనుల అదృష్టమని కొనియాడారు.

ఆయన నిబద్ధతకు కొత్త జిల్లాలో ఆయన సేవలను కొనసాగించి జిల్లా అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పలువురు గిరిజనులు విలేకరుల దృష్టికి తీసుకొచ్చి కోరారు.

### ఎస్కే యూనివర్శిటీ దూరవిద్య కేంద్రంలో

# దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలి

దూరవిద్య కేంద్రంలో నిధులు కాజేసిన యూనివర్సిటీ ప్రొఫెసర్ లపై చర్యలు తీసుకోవాలి



ఎస్.కె.యూనివర్సిటీ (విజయభాను న్యూస్) : ఎస్కె యూనివర్శిటీ దూర విద్య కేంద్రంలో దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్కే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రామకృష్ణ రెడ్డికి రిజిస్టర్ కృష్ణ కుమారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం పత్రిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి జిల్లా ఉపాధ్యక్షులు కుల్లాయస్వామి మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో దూరవిద్యా కేంద్రం (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) 2000 సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందిన్నారు..దీని వల్ల రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగులకు మరియు ఉద్యోగులకు దూరవిద్య ద్వారా డిగ్రీ పీజీ కోర్సులు పూర్తి చేసుకోవడానికి అవకాశం కల్పించారున్నారు.దానివల్ల కోట్లాది రూపాయల యూనివర్సిటీకి ఆదాయం సమకూర్చడం జరిగింది. ఈ నేపథ్యంలో 2012 నుండి 2014 వరకూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ గా పో"ఎస్ శంకర్ నాయక్ గారి పదవీ కాలంలో కోట్లాది రూపాయలు ఆదాయం ఆర్జించడం జరిగింది.పో" శంకర్ నాయక్ ఉన్న పదవీ కాలంలో దూర విద్యా కేంద్రం నోటిఫికేషన్ పరీక్షల నిర్వహణ, మూల్యంకరణ మరియు ఇతర అవసరాల నిమిత్తం కొరకు దాదాపు రెండు కోట్ల రూపాయలు ముందస్తుగా తీసుకువడం జరిగిందిన్నారు. అయితే తాను పెట్టిన ఖర్చులు మరియు మిగులు సంబంధించి వినియోగ బిల్లులను యూనివర్సిటీ ఫైనాన్స్ మరియు అకౌంట్స్ విభాగంలో క్లియర్ చేయలేదు. ఈ నిధుల విషయంలో అనేక అవకతవకలు జరిగినప్పటికీ ఫైనల్స్ మరియు ఆడిట్ విషయంలో సంతకాలు చేయమని రిజిస్టర్ పై ఒత్తిడి తీసుకువస్తున్నారు. యూనివర్సిటీ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రొఫెసర్ ఎస్ శంకర్ నాయక్ గారి కంటే జూనియర్ అయినా మరియు అయిన తర్వాత దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు చైర్మన్ గా ఎస్కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ మరియు జెవెంటియు ఫైనాన్స్ ఆఫీసర్ లను సభ్యులుగా విచారణ కమిటీ నియమించింది అన్నారు. ఈ విచారణ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తున్న ఆంజనేయులు గారు కూడా దూరవిద్య కేంద్రం డైరెక్టర్ గా తాను పదవీ కాలంలో 80 లక్షల రూపాయలు అడ్వాన్స్ గా ఇంతవరకు ఆ అడ్వాన్స్ నిధుల వినియోగానికి సంబంధించిన బిల్లులు ఫైనాన్స్ మరియు ఆడిట్ విభాగం లో క్లియర్ చేయలేదు.. ప్రొఫెసర్ శంకర్ నాయక్ గారు తొందరలో రిటైర్మెంట్ కూడా కాబోతున్నారు. కావున వైస్ ఛాన్సలర్ గారు ఇప్పటికైనా స్పందించి ప్రొఫెసర్ ఎస్ శంకర్ నాయక్ మరియు డి ఆంజనేయులు గారి హయాంలో జరిగిన నిధులు దుర్వినియోగం పై సంబంధిత విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విచారణ చేపట్టి దుర్వినియోగం నిధుల వారి నుండి రికవరీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.లేని పక్షంలో ఈ అవినీతి వ్యవహారం పై అఖిల భారత విద్యార్థి సమాఖ్య గా ఏఐఎస్ఎఫ్ పెద్దఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు వేణు నాయకులు రజినీకాంత్ అనిల్ కుమార్ దివాకర్ రంగా అ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య రివ్యూ






**చిత్రం:** ఆచార్య నటీనటులు: చిరంజీవి, రామ్‌చరణ్, తనికెళ్ల భరణి, పూజా హెగ్డే, అజయ్, సోనూసూద్, సంగీత, జిషు సేన్‌గుప్త తదితరులుబీ సంగీతం: మణిశర్మబీ సినిమాటోగ్రఫీ: తిరుబీ ఎడిటింగ్: నవీన్ నూలిబీ నిర్మాత: నిరంజన్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, రామ్‌చరణ్‌బీ రచన, దర్శకత్వం: కొరటాల శివబీ విడుదల: 29-04-2022

తండ్రీ తనయులు చిరంజీవి - రామ్‌చరణ్ కలిసి నటించిన సినిమాగా... వరుస విజయాలతో తక్కువ సమయంలోనే స్టార్ దర్శకుడు అనిపించుకున్న కొరటాల శివ సినిమాగా... మొదట్నుంచీ ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తిని రేకెత్తించింది 'ఆచార్య' ఇక అభిమానులనైతే మరింతగా ఊరించిన కలయిక ఇది. కొబ్బరికాయ కొట్టినప్పట్నుంచే సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. కానీ, కరోనా కష్టాలతో చాలా రోజులు సెట్స్‌పైనే మగ్గిందీ చిత్రం. అయినా సరే, ప్రేక్షకుల్లో ఈ సినిమాపై ఏమాత్రం క్రేజ్ తగ్గలేదు. ఆకాశాన్ని తాకే అంచనాల మధ్య ఎట్టకేలకి ఈ వారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. మరి చిత్రం అందుకు తగ్గట్టే ఉందా? చిరు-చరణ్ తెరపై చేసిన సందడి ఏంటి? 'ఆచార్య'తో కొరటాల చెప్పించిన గుణపాఠాలు ఏంటి?

కథేంటంటే: 800 యేళ్ల చరిత్ర ఉన్న టెంపుల్ టౌన్ ధర్మస్థలి. ధర్మానికి... ఆయుర్వేద వైద్యానికి ప్రసిద్ధి. అక్కడ అధర్మం చోటు చేసుకున్నప్పుడు అమ్మవారే ఏదో రూపంలో వచ్చి ధర్మాన్ని నిలబెడుతుంటుంది. అమ్మవారి పాదాల చెంత ధర్మమే పరమావధిగా నివసిస్తున్న ఓ చిన్న తండాకి పాదఘట్టం అని పేరు. ఆ పాదఘట్టం, దానిపక్కన ఉన్న సిద్ధవనంపై కొంతమంది అక్రమార్కుల కన్ను పడుతుంది. టెంపుల్ టౌన్ ధర్మస్థలిపై కూడా బసవ (సోనూసూద్) పాగా వేస్తాడు. ఎదురొచ్చిన వాళ్లని అంతం చేస్తూ అక్రమాలు కొనసాగిస్తుంటాడు. పాదఘట్టం జనాల్ని, ధర్మస్థలిని కాపాడేవారే లేరా అనుకునే సమయంలో కామ్రేడ్ ఆచార్య (చిరంజీవి)(%జష్ట్రఱతీఝఅయివవజఱ%) వస్తాడు. ఇంతకీ ఆచార్య ఎవరు?ఆయన్ని ఎవరు పంపించారు? ధర్మస్థలిలోనే పెరిగిన సిద్ధ (రామ్‌చరణ్)కీ, ఆచార్యకీ సంబంధమేమైనా ఉందా? తదితర విషయాల్ని తెరపై చూడాల్సిందే.



ఎలా ఉందంటే?: తీసింది తక్కువ సినిమాలే అయినా, తన మార్క్ రచనతో ప్రేక్షకులపై బలమైన ప్రభావం కనిపించేలా చేశారు కొరటాల శివ ఆయన్నుంచి సినిమా.. అదీ కూడా చిరంజీవి లాంటి అగ్ర కథానాయకుడు తోడయ్యాడు కాబట్టి ఓ కొత్త కథో, లేదంటే ఇంకేదైనా బలమైన అంశమో ఊహిస్తారు ప్రేక్షకులు. కానీ కొరటాల మాత్రం ఈసారి తన రచనలోని బలం కంటే కూడా... చిరంజీవి, రామ్‌చరణ్‌ల స్టార్ వ్యాల్యూనే ఎక్కువగా నమ్ముకున్నట్టున్నారు. వాళ్ల ఇమేజ్‌కి తగ్గ కమర్షియల్ అంశాల్ని మాత్రమే జోడించి 'ఆచార్యని తీర్చిదిద్దారు. ఇందులో కాలం చెల్లిన కథ, కథనాలు తప్ప కొరటాల మార్క్ అంశాలు ఎక్కడా కనిపించవు. కాకపోతే టెంపుల్ టౌన్ అంటూ ప్రేక్షకుల్ని ధర్మస్థలి ప్రపంచంలోకి తీసుకెళ్లి కూర్చోబెట్టారు. అదొక్కటే కొత్త నేపథ్యాన్ని ఆవిష్కరించినట్టు అనిపిస్తుంది. కానీ, కథంతా దాని చుట్టూనే తిప్పడంతో ఒక దశ దాటిన తర్వాత ధర్మస్థలి కూడా పాతబడిపోతుంది.



పాదఘట్టం పరిచయం తర్వాత, ఆచార్య ధర్మస్థలిలోకి అడుగు పెట్టడంతో అసలు కథ మొదలవుతుంది. ధర్మస్థలిలో అధర్మానికి కారణమవుతున్న బసవ ముఠా ఆగడాల్ని ఆచార్య అడ్డుకోవడమే ప్రథమార్ధమంతా. పోరాట ఘట్టాలు, పాటలతో సినిమా ముందుకు సాగుతుంది. కథలో మాత్రం ఎక్కడా ఆసక్తి రేకెత్తదు. విరామానికి ముందు సిద్ధ పాత్ర పరిచయం కావడంతో ద్వితీయార్ధంపై కాసిన్ని ఆశలు రేకెత్తుతాయి. సిద్ధగా రామ్‌చరణ్ కాసేపు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తాడు. కానీ, కాసేపటి తర్వాత తొలి భాగంలో చూసినట్టుగానే మళ్లీ అదే పాదఘట్టం, అక్రమార్కుల ఆగడాలే ఆవిష్కృతమవుతాయి. రామ్‌చరణ్ - పూజాహెగ్డేల మధ్య సన్నివేశాలైనా కొత్తదనాన్ని పంచుతాయనుకుంటే వాటిలోనూ బలం లేదు. సిద్ధ ఎవరు? తను ఎలా ధర్మస్థలిలోకి వచ్చాడనే విషయాలు కాసిన్ని భావోద్వేగాల్ని పంచుతాయి.(%రాఎష్ట్రఘతీఝ =వజఱవష%) సిద్ధపై బసవ గ్యాంగ్ దాడి తర్వాత కథ అడవుల్లోకి మారుతుంది. ధర్మస్థలికి ముప్పు పొంచి ఉందని అర్థమైనా... దాన్ని మరిచిపోయి ఆచార్యతో కలిసి సిద్ధ ప్రయాణం చేయడంతో కథ పక్కకు మళ్లినట్టు అనిపిస్తుంది. చిరంజీవిరామ్‌చరణ్‌ల పాత్రల్ని, కథ నడిచే టెంపుల్ టౌన్‌నీ, ఇతరత్రా పాత్రల్ని బలంగానే డిజైన్ చేసినా... కథ కథనాల పరంగా మాత్రం దర్శకుడి పనితనం తేలిపోయింది. దాంతో ప్రతీ సన్నివేశం గ్రాండియర్‌గా కనిపించినా దాని తాలూకు ప్రభావం మాత్రం ప్రేక్షకుడిపై మచ్చుకైనా కనిపించదు. చిరంజీవి, రామ్‌చరణ్ కలిసి కనిపించే సన్నివేశాలు మాత్రం అభిమానులకి కిక్‌నిచ్చేలా ఉంటాయి. ముఖ్యంగా భలే భలే బంజారా పాటలో ఇద్దరి నృత్యం చాలా బాగుంటుంది.

ఎవరెలా చేశారంటే?: చిరంజీవి కామ్రేడ్ ఆచార్యగా చక్కటి అభినయం ప్రదర్శించారు. ఆయన కనిపించిన విధానంతోపాటు పోరాట ఘట్టాలు, డ్యాన్సులతో అలరించారు. రామ్‌చరణ్(%=ఘఎ ఎష్ట్రఘతీఝఅ%) ద్వితీయార్ధం మొత్తం కనిపిస్తారు. వాళ్లిద్దరివే బలమైన పాత్రలు. సోనూసూద్, జిషూసేన్ గుప్తా ప్రధాన ప్రతినాయకులుగా కనిపిస్తారు. పూజాహెగ్డే పాత్రకిపెద్దగా ప్రాధాన్యం లేదు. సిద్ధని ప్రేమించిన యువతిగా కనిపిస్తుందంతే. నీలాంబరి పాటలో అందంగా కనిపించింది. రెజీనా శానాకష్టం అంటూ సాగే ప్రత్యేకగీతంలో సందడి చేసింది.సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. మణిశర్మ పాటలు, నేపథ్య సంగీతంతో సినిమాపై ప్రభావం చూపించారు. తిరు కెమెరా పనితనం మెప్పిస్తుంది. ధర్మస్థలి నేపథ్యాన్ని ఆవిష్కరించిన తీరు చాలా అందంగా ఉంటుంది. నిర్మాణం పరంగా చక్కటి హంగులు కనిపిస్తాయి. దర్శకుడు కొరటాల శివ ధర్మం అంటూ చెడుపై మంచి సాధించే ఓ సాధారణ కథని చెప్పారు. ఇప్పటిదాకా తీసిన ప్రతీ సినిమాతోనూ తనదైన ముద్ర వేసిన కొరటాల శివ.... ఈ సినిమాతో మాత్రం కొత్తగా ఏమీ చెప్పలేకపోయారు.

## డ్రెస్సింగ్ రూమ్ ఎప్పుడూ ఒకేలా ఉండదు - గావస్కర్

### వార్నర్‌పై ప్రశంసలు కురిపించిన క్రికెట్ దిగ్గజం



టీ20 లీగ్‌లో గత రెండు సీజన్లు నిరాశపరిచిన డేవిడ్ వార్నర్ ప్రస్తుత సీజన్‌లో మాత్రం అదరగొట్టేస్తున్నాడు. ఐదు మ్యాచుల్లో మూడు అర్ధశతకాలతో 219 పరు గులు చేశాడు. రెండు దశల్లో జరిగిన 2021 సీజన్‌లో హైదరాబాద్ తరఫున ఆడిన డేవిడ్ వార్నర్.. ఎక్కువగా బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. అయినా హైదరాబాద్ రిటెయిన్ చేసుకోలేదు. దీంతో మెగా ఆక్షన్‌లోకి వచ్చిన డేవిడ్ వార్నర్‌ను ఢిల్లీ రూ.6.25 కోట్లకు దక్కించుకుంది. ఢిల్లీ తరఫున ఈ సీజన్‌లో బరిలోకి దిగిన డేవిడ్ వార్నర్ అత్యుత్తమ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. డేవిడ్ ఆటతీరుపై టీమ్‌ఇండియా క్రికెట్ దిగ్గజం సునిల్ గావస్కర్ విశ్లేషించాడు.

"ఢిల్లీ డ్రస్సింగ్ రూమ్‌లోని పాజిటివ్ వాతావరణం డేవిడ్ వార్నర్ ఆటతీరుపై స్పష్టమైన ప్రభావం చూపింది. అందువల్లే అద్భుతంగా ఆడుతున్నాడు. ఇదే గత రెండు సీజన్లలో హైదరాబాద్ జట్టు ఫ్రాంచైజీ వద్ద దొరకలేదు. ఒక్కోసారి బాగా ఆడకపోతే డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం సరిగా అనిపించదు. ఇది గ్యారంటీగా ఆటపై ప్రభావం చూపుతుంది. అదే గతంలో డేవిడ్ వార్నర్ విషయంలో జరిగింది. ఎప్పుడైతే ఢిల్లీ జట్టుకు మారాడో వార్నర్ చాలా సంతోషంగా ఉన్నాడు. తన బ్యాటింగ్ ప్రదర్శనలోనూ మార్పు వచ్చింది. ఇంకా సాధించాలనే తపన కనిపిస్తోంది. గత సీజన్ ప్రదర్శనను పక్కనపెడితే తాను ఆడిన జట్ల కోసం డేవిడ్ ఎంతో చేశాడు. ప్రతి ఆటగాడి క్రీడా జీవితంలో ఫామ్ కోల్పోవడం జరుగుతూనే ఉంటుంది. ఆ తర్వాత పుంజుకుని రావడం మాత్రం అద్భుతం" అని సునిల్ గావస్కర్ ప్రశంసించాడు.

## ఉమ్రాన్ మాలిక్‌ను వీలైనంత త్వరగా భారత జట్టుకు ఎంపిక చేయాలి - చిదంబరం



హైదరాబాద్ పేసర్ ఉమ్రాన్ మాలిక్‌కు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వీలైనంత త్వరగా టీమ్‌ఇండియాకు ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం ఆకాంక్షించారు. మాలిక్ ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తూ.. 150 కిమీ వేగంతో బంతులు సంధిస్తున్నాడు. దీంతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాడు. ఈ క్రమంలోనే గతరాత్రి గుజరాత్‌తో ఆడిన మ్యాచ్‌లో మరోసారి నిప్పులు చెరిగాడు. నాలుగు ఓవర్లలో 25 పరుగులే ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. దీంతో ఈ టోర్నీలో అనక్యాప్డ్ ప్లేయర్‌గా ఐదు వికెట్ల ఘనత సాధించిన ఐదో క్రీడాకారుడిగా నిలిచాడు.ఈ నేపథ్యంలోనే అతడి బౌలింగ్‌ను మెచ్చుకున్న చిదంబరం మ్యాచ్ అనంతరం రెండు టీట్లు చేశారు. 'ఉమ్రాన్ తన బౌలింగ్‌తో తుపాను సృష్టిస్తూ ఆ దారిలో వచ్చేవాటిని తనలో కలిపేసుకుంటున్నాడు. అతడి భయంకరమైన పేస్ బౌలింగ్, దూకుడుతనం కళ్లారా చూడాల్సినవే. ఈ ఒక్క ప్రదర్శనతోనే ఉమ్రాన్.. ఈ సీజన్‌లో కనుగొన్న మేటి ఆటగాడిగా నిలిచి పోతాడనడంలో సందేహం లేదు. అతడికి బీసీసీఐ ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చి, వీలైనంత త్వరగా భారత జట్టుకు ఎంపిక చేయాలి' అని చిదంబరం అభిప్రాయపడ్డారు. అంతకు ముందు పంజాబ్‌తో ఆడిన మ్యాచ్‌లో నాలుగు వికెట్లు సాధించినప్పుడు కూడా మరో కాంగ్రెస్ లీడర్ శశిథరూర్.. ఉమ్రాన్ బౌలింగ్‌ను ప్రశంసించాడు. అతడిని త్వరగా జాతీయ జట్టులోకి పంపాలని, అలాగే త్వరలో ఇంగ్లాండ్ పర్యటనకు కూడా ఎంపిక చేయాలని సూచించారు.

## సీఎం కేసీఆర్, చిరంజీవిని కలిసిన మంత్రి ఆర్కే రోజా



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా కుటుంబ సమేతంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ప్రగతి భవన్‌లో కేసీఆర్‌తో భేటీ అయ్యారు. మంత్రి రోజాకు సీఎం కేసీఆర్ అభినందనలు తెలిపారు. రోజాను కేసీఆర్ దంపతులు సంప్రదాయబద్ధంగా బొట్టుపెట్టి సత్కరించారు. అదేవిధంగా మెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులను మంత్రి ఆర్కే రోజా మర్యాదపూర్వకంగా కలిశారు. సినీ పరిశ్రమ నుంచి వెళ్లి ఏపీ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన రోజాను చిరంజీవి దంపతులు ఈ సందర్భంగా అభినందించారు.





## 'శాకుంతలం' ప్రత్యేక పోస్టర్




సమంత పుట్టినరోజు సందర్భంగా ఆమెకు సోషల్ మీడియాలో అభిమానులు, ఆమె నటిస్తున్న చిత్రబృందాల నుంచి పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. విజరు సేతుపతి, నయన తారతో కలిసి సమంత నటించిన "కాతు వాకుల రెండు కాదల్" 28న విడుదలై థియేటర్లలో సందడి చేస్తోంది. 'శాకుంతలం' నుంచి ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపింది ఆ చిత్రబృందం. ఈ చిత్రంలో దుష్యంతుడిగా దేవ్ మోహన్ నటించారు. అల్లు అర్జున్ కుమార్తె అర్హ ఈ చిత్రంతో ఎంట్రీ ఇవ్వబోతోంది. మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో మోహన్ బాబు, సచిన్ ఖేడేకర్, గౌతమి తదితరులు కీలకపాత్రల్లో కనిపించ బోతున్నారు. 'శాకుంతలం'తో పాటు సమంత యశోద, సిటాడెల్, అరేంజ్‌మెంట్స్ ఆఫ్ లవ్ చిత్రాల్లో నటిస్తున్నారు.

## జూన్ 24న 'సమ్మతమే'



యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'సమ్మతమే'. గోపీనాథ్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంలో చాందిని చౌదరి కథానాయిక. యుజి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కంకణాల ప్రవీణ ఈ రొమాంటిక్ చిత్రాన్ని నిర్మించారు. శేఖర్‌చంద్ర ఈ చిత్రానికి సంగీతం అందించారు. తాజాగా ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌కు సంబంధించిన విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ మేరకు ఓ రొమాంటిక్ పోస్టర్ ద్వారా 'సమ్మతమే' చిత్రాన్ని జూన్ 24న థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు తెలిపింది.

## బ్లాక్ రైస్ తిన్నారా ఎప్పుడైనా?

# ఇందులో ఉండే పోషకాల గురించి తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు





వైట్ రైస్ తెలుసు.. కానీ ఈ బ్లాక్ రైస్(నల్ల బియ్యం) ఏందబ్బా అంటారా? అందరూ తినేది వైట్ రైసే. కానీ.. దాంట్లో ఉండే పోషకాల కంటే కూడా బ్లాక్ రైస్‌లో చాలా పోషకాలు ఉంటాయి. అందుకే.. బ్లాక్ రైస్‌ను తింటే చాలా రకాల వ్యాధులకు చెక్ పెట్టొచ్చు. అంతా బాగానే ఉంది కానీ.. ఈ బ్లాక్ రైస్ ఎక్కడ దొరుకుతుంది అంటారా? పదండి.. ఇంకాస్త వివరంగా బ్లాక్ రైస్ గురించి తెలుసుకుందాం.

గత రెండు మూడేళ్ల నుంచే దేశ వ్యాప్తంగా రైతులు బ్లాక్ రైస్‌ను పండిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ పలు చోట్ల బ్లాక్ రైస్‌ను పండిస్తున్నారు. కాకపోతే.. చాలా తక్కువ ఎకరాల్లో ఈ పంటను ప్రస్తుతం పండిస్తున్నారు. అయితే.. కొన్ని కిరాణా, బియ్యం కొట్టుల్లో బ్లాక్ రైస్‌ను అమ్ముతున్నారు. కాకపోతే సాధారణ బియ్యం కన్నా.. బ్లాక్ రైస్ ధర మూడు నుంచి నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది.

ఉదాహరణకు.. వైట్ రైస్ 50 రూపాయలకు కిలో ఉంటే.. బ్లాక్ రైస్ మాత్రం రూ.200 వరకు కిలో ఉంటుంది. అందుకే.. చాలామంది ఈ బియ్యాన్ని కొనేందుకు వెనుకడుగు వేస్తున్నారు. కాకపోతే.. ఈ బియ్యంలో ఉండే పోషకాల వల్ల.. ఈ బియ్యాన్ని తింటే ఆరోగ్యపరంగా చాలా లాభాలు ఉంటాయి.

బ్లాక్ రైస్‌లో ఉండే పోషకాలు ఏంటి?

బ్లాక్ రైస్ చూడటానికి నల్లగా ఉంటాయి. ఒక వంద గ్రాముల బ్లాక్ రైస్‌ను తీసుకుంటే.. అందులో 8.5 గ్రాముల ప్రొటీన్లు, 3.5 గ్రాముల ఐరన్, 4.9 గ్రాముల ఫైబర్, 8.5 గ్రాముల ప్రొటీన్స్ ఉంటాయి. కోసైనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. అవి శరీరంలో ఇమ్యూనిటీని పెంచుతాయి. అలాగే షుగర్ వ్యాధిగ్రస్తులకు ఈ బియ్యం మంచి ఔషధంలా పనిచేస్తాయి. విటమిన్స్, ఖనిజాలు బ్లాక్ రైస్‌లో ఎక్కువగా ఉంటాయి. షుగర్‌తో పాటు క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా బ్లాక్ రైస్ నివారిస్తుంది. ఇందులో ఉండే ఔషధ గుణాల వల్ల ఈ బియ్యాన్ని ఆయుర్వేద మందు తయారీలోనూ ఉపయోగిస్తారు.

మీకు ఇంకో విషయం తెలుసా? ఈ బ్లాక్ రైస్‌ను రైతులు రసాయనాలు వేసి పండించరు. సహజసిద్ధంగా పండిస్తారు. వీటికి రసాయనాల అవసరం లేకుండానే సేంద్రీయ ఎరువులతో వీటిని పండించడం వల్ల ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూర్చుతాయి.




## బరువు తగ్గాలా..?

# ఈ చిట్కాలు పాటించండి..!



చాలా మంది కొంచెం లావు అయితే చాలు అయ్యో చాలా లావు అయిపోయామని హైరానా పడిపోతుంటారు. శరీరం నాజుగ్గా ఉంచుకోవడం కోసం కొంత మంది ప్రయత్నిస్తే.. మరి కొంతమంది ఆరోగ్యం కోసమంటారు. ఇంకొంత మంది సెక్సీగా కనబడటానికి అంటుంటారు. వయసుకు మించిన బరువు ఉండటం మన ఆరోగ్యానికి హానికరం. ఇందుకోసం తిండి మానేస్తుంటారు. డైటింగ్ చేస్తుంటారు. ఫలితంగా ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటారు. డైటింగ్ చేయకుండా, తిండి మానేయకుండా శరీరం బరువు తగ్గాలంటే ఈ చిట్కాలు పాటించండి.


ఆహారంలో ఉప్పు, చక్కెరను వీలైనంత తక్కువగా వాడేలా చూసుకోవాలి. ఇది శరీరం బరువు కోల్పోయే ప్రక్రియను సులభతరం చేస్తుంది. మార్పులు కూడా త్వరగా కనిపిస్తాయి. ఎక్కువ ఉప్పు తీసుకోవడం వల్ల శరీరంలో నీరు నిలుపుకునే సమస్య ఏర్పడి శరీరంలో వాపు సమస్య వస్తుంది. ధాన్యాల కన్నా చక్కెరలు మన శరీరంలో కొవ్వును ఐదు రెట్లు వేగంగా పెంచుతుందని పరిశోధనలు చెప్తున్నాయి. అందుకని ఉప్పు, చక్కెరలు తగ్గించడం ద్వారా శరీరం బరువును తగ్గించుకోవచ్చు.



నీరు దివ్యౌషధం. ఎంత ఎక్కువగా నీరు తాగితే అంత ఆరోగ్యంగా ఉంటాం. సాధారణంగా డ్రింక్స్ అంటే మనలో చాలా మంది ఎక్కువగా పంచదార కలపిన జ్యూసులు, సోడా, ఎనర్జీ డ్రింక్స్ తాగడంపై ఆధారపడతారు. దాంతో శరీరంలో అదనంగా మరి కొంత కొవ్వు ఏర్పడుతుంది. అలా కాకుండా నీళ్ళను ఎక్కువగా తాగడం అలవాటు చేసుకోవాలి. నీళ్లు తాగడం వల్ల సైడ్ ఎఫెక్ట్సు ఉండవు. రక్తంలోని సోడియం నిల్వలు పల్చబడతాయి. అయితే, ఒకేసారి ఎక్కువగా తాగకుండా.. కొంచెం కొంచం తాగుతూ ఉండాలి.

సరైన ఆహారాన్ని సరైన సమయానికి తినడం కూడా మనకు ఆరోగ్యాన్ని తెచ్చిపెడుతుంది. తినే సమయాన్ని సరిచేయడం ద్వారా ఆ సమయంలో ఆకలిని నియంత్రించగలుగుతాం. తినే సమయాలను నిర్ణయించకపోతే ఏదైనా తినడం అలవాటు అవుతుంది. దీనివల్ల కొవ్వు పెరుగుతుంది. అలాకాకుండా నిత్యం ఒకే సమయానికి తినడం అలవాటు చేసుకోవాలి. ప్లేట్‌లో సమతుల్య ఆహారం ఉండేలా చూడాలి. నిత్యం పండ్లు తినడం చాలా మంచిది. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినడం వల్ల ఆకలి వేయకుండా శరీరం బరువు తగ్గించుకోవచ్చు.

ఇక నిద్ర కూడా మన శరీరం బరువును నియంత్రించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. నిద్ర లేకపోవడం ఊబకాయానికి దారితీస్తుంది. అలాగే దినచర్యను పాడు చేస్తుంది. నిద్ర లేకపోవడం వల్ల శరీరంలో బరువును నియంత్రించే లెప్టిన్ అనే హార్మోన్ స్థాయి తగ్గుతుంది. ఊబకాయం వేగంగా పెరుగుతుంది. అందుకని ప్రతిరోజూ 6 నుంచి 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి.



శరీరం బరువు తగ్గించుకోవడంలో వ్యాయామానికి పెద్ద పాత్ర ఉన్నది. అందుకని వ్యాయమం చేయడాన్ని మిస్సవ్వద్దు. రన్నింగ్, జాగింగ్, స్కిప్పింగ్ వంటి వ్యాయామాలు.. శరీరం బరువు తగ్గించడంలో కీలకంగా పనిచేస్తాయి. ప్రభావం కూడా చాలా వేగంగా ఉండి ఎక్కువ కాలం ఉంటుంది. దుమ్ము దులపడం, కడగడం, తోట పని చేయడం, నీళ్లు నింపడం వంటి ఇంటి పనులను చేయడం ద్వారా చాలా క్యాలరీలు కరిగించుకోవచ్చు.

## చాక్లెట్ కేక్



**కావలసిన పదార్థాలు: గోధుమ పిండి- కప్పు, కొకొ పౌడర్ - ఆరు స్పూన్లు, బాదం పాలు- పావు కప్పు, చక్కెర - పావు కప్పు, ఉప్పు- చిటికెడు, చల్లని నీళ్లు - కప్పు, సన్‌ఫ్లవర్ నూనె- రెండు స్పూన్లు, బేకింగ్ పౌడర్ - స్పూను, నిమ్మరసం- స్పూను.**

తయారుచేసే విధానం: బేకింగ్ పాన్ లోపల భాగమంతా నూనె రాయాలి. ఓ గిన్నెలో గోధుమ పిండి, ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో చక్కెర, నీళ్లు వేసి బాగా కలపాలి. చక్కెర అంతా కరిగాక నూనెను కూడా వేసి మళ్లీ కలపాలి. ఆ తరవాత నిమ్మరసం జతచేయాలి. ఇందులోనే గోధుమ పిండి, బేకింగ్ పౌడర్ వేసి అంతా కలియబెట్టాలి. ఈ మిశ్రమాన్ని బేకింగ్ పాన్‌లో వేసి ఉడికిస్తే కేక్‌గా మారుతుంది. ఓ చిన్న గిన్నెలో నూనె, బాదం పాలు, చక్కెర వేసి వేడిచేయాలి. చక్కెరంతా కరిగాక కొకొ పౌడర్‌ని కలపాలి. అంతా కలిశాక స్టవ్ కట్టేయాలి. ఈ వేడి ద్రవాన్ని కేక్ మీద, అంచుల మీద పోయాలి. చల్లారాక ఫ్రిజ్‌లో రెండు గంటలు పెడితే చాక్లెట్ కేక్ రెడీ.

## స్పాంజ్ కేక్



**కావలసిన పదార్థాలు: కోడిగుడ్లు - నాలుగు, పిండి - ముప్పావు కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనీలా ఎసెన్స్ - అర టీస్పూన్, బేకింగ్ పౌడర్ - అర టీస్పూన్, బట్టర్ పేపర్.**

తయారీ విధానం: బట్టర్ పేపర్‌ను టిన్ సైజుకు తగినట్టుగా రెండు ముక్కలుగా కట్ చేసుకోవాలి. తరువాత టిన్ అడుగు భాగాన బట్టర్ పేపర్‌ను పరచాలి. ఒక పాత్రలో కోడిగుడ్లు పగలగొట్టి అందులో పంచదార, వెనీలా, ఉప్పు, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలియబెట్టాలి. ఇప్పుడు మరొక పాత్రలో పిండి తీసుకోవాలి. కోడిగుడ్ల మిశ్రమాన్ని పిండిపై పోయాలి. నెమ్మదిగా స్పూన్‌తో కలియబెట్టాలి. ఈ మిశ్రమాన్ని టిన్‌లో తీసుకుని ఓవెన్‌లో బేక్ చేయాలి. చల్లారిన తరువాత కేక్ సర్వ్ చేసుకోవాలి.

# రామాయణం








### దశరథుని పుత్రకామేష్టి

సూర్యోదయం అయింది. వాల్మీకి ఆశ్రమానికి నారదమహర్షి విచ్చేశాడు. అతనికి అన్ని సపర్యలూ చేశాడు వాల్మీకి. తర్వాత ఇలా ప్రశ్నించాడతన్ని.''మహర్షీ! లోకంలో పరాక్రమ, జ్ఞాన సద్గుణాల్లో సర్వశ్రేష్టుడు ఎవరు? అటువంటి వ్యక్తి ఉన్నాడా? ఉంటే దయచేసి అతని గురించి వివరించండి.''సమాధానంగా సన్నగా నవ్వాడు నారదుడు.''ఇది నా వేడుకోలు స్వామీ! అనుగ్రహిం చండి.'' చేతులు జోడించి నమస్కరించాడు వాల్మీకి. అతని హృదయవేదనను అర్థం చేసు కున్నాడు నారదుడు. చెప్పాడిలా.''సద్గుణాల్లో సర్వశ్రేష్టుడు లేకనేం, ఉన్నాడు. అతని పేరు శ్రీరామచంద్రుడు. అయోధ్యను ఏలు తున్నాడు.'' అన్నాడు. తర్వాత రామకథను సంగ్ర హంగా వివరించి, వెళ్ళిపోయాడు అక్కణ్ణుంచి. నారదుడు చెప్పిన రామకథను పదేపదే మననం చేసుకున్నాడు వాల్మీకి. అద్భుతం, అమోఘం అను కున్నాడు. అంతలో శిష్యుడు భరద్వాజుడు వచ్చాడక్కడకి. ఇద్దరూ స్నానానికి బయల్దేరారు. తమసానదిని సమీపించారు. దారిలో ఓ చెట్టు మీద క్రౌంచపక్షుల జంటను గమనించాడు వాల్మీకి. చాలా ఉల్లాసంగా ఉన్నాయవి. ప్రేమో న్మత్తంగా ప్రవర్తిస్తున్నాయి. అంతలో ఓ బాణం వచ్చి జంటలోని మగపక్షిని కూల్చింది. ప్రాణాలు కోల్పోయి చెట్టుపై నుంచి కిందపడింది మగపక్షి. దానిని చూసి ఆడపక్షి రోదించసాగింది. చూశా డది వాల్మీకి.

జాలితో చలించిపోయాడతను. ఆవే దన చెందాడు. ఆ ఆవేదన ఆవేశమయింది. తల తిప్పి చూశాడిటు. తన బాణానికి నేల కూలిన పక్షికోసం పరుగున వస్తున్న బోయ కనిపించాడు. రక్తారుణనేత్రా లతో ఇలా శపించా డతన్ని. ''మానిషాద ప్రతిష్ఠాం త్వ, మగమః శాశ్వతీం సమాః,యత్ క్రౌంచ మిథునాదేక, మవధీః కామ మోహితమ్.''''ఓయీ బోయా! ప్రేమోన్మత్తమై ఉన్న ఈ జంట పక్షులలో ఒకదాన్ని చంపిన కారణంగా కల కాలం నువ్వు అప్రతిష్ట పాలవుదువుగాక.''ముని శాపానికి భయపడ్డాడు బోయ. అక్క ణ్ణుంచి పరుగందు కున్నాడు. భయపడి పారి పోతున్న బోయని చూసి, తల విదిల్చాడు వాల్మీకి. జాలి చెందాడు. శాంతించాడు. మధన పడ్డాడు. తనకేమయింది? ఎందుకిలా ప్రవర్తించాడు? అను కున్నాడు. తర్వాత శాపాన్ని తలపోశాడు. చక్కని పదాల పొందికతో, రెండు సమపాదాలతో, శ్లోకమయిన తన మాటలకు తానే విస్తు పోయాడు వాల్మీకి. ఆ మానసికావస్థలోనే శిష్యుని సహా స్నానం ముగించుకుని, ఆశ్రమానికి చేరు కున్నాడు. మౌనంగా కూర్చున్నాడక్కడ. కళ్ళు మూసుకున్నాడు. జరిగిన దాని గురించి ఆలో చించసాగాడు.ఎవరో వచ్చిన అలికిడి అయింది. కళ్ళు తెరచి చూశాడు. సృష్టికర్త, చతుర్ముఖుడు సాక్షాత్తు బ్రహ్మ. సాక్షాత్కరించాడక్కడ.

దేవతలతోనూ, ఋషులతోనూ తరలి వచ్చాడు. అతనికి చేతులు జోడించి, నమస్కరిస్తూ లేచి నిల్చున్నాడు వాల్మీకి.''వాల్మీకీ! నువ్వేలాంటి పాపకార్యమూ చెయ్య లేదు. మంచిపనే చేశావు. చేసిన మంచిపనికి ఆనందించు. నా ఆదేశానుసారం, వాణి నీ వాక్కులో ప్రవేశించింది. దాని ఫలితమే శోకంతో నువ్వు పలికిన వాక్కు, శ్లోకరూపం దాల్చింది.'' అన్నాడు బ్రహ్మ. అవునా! అన్నట్టుగా ఆశ్చర్య పోయాడు వాల్మీకి.''నారదుడు చెప్పిన రామకథను నువ్విందాక పలికావే శ్లోకం, ఆ శ్లోక ఛందస్సులోనే కావ్యంగా రచించు. అది లోకకల్యాణకారకమవుతుంది. తర తరాలూ వర్థిల్లుతుంది.''ఆనందంతో చలించిపోయాడు వాల్మీకి.''నా అనుగ్రహంతో రామకథలోని పాత్రలు ఏఏ పనులు చేపట్టిందీ, వారేం మాట్లాడిందీ, ఎలా ఆలోచించిందీ అన్నీ నీ దివ్యదృష్టికి అందు తాయి. అలా అందడమేకాదు, నా ఆశీస్సులతో నువ్వు రచించిన మహాకావ్యం ఈ విశ్వం అంతటా వ్యాపించి, కులపర్వతాలూ, సాగరాలూ, సూర్య చంద్రులూ ఉన్నంతకాలం వర్థిల్లుతుంది.

నీ కావ్యం సహా నువ్వు కూడా కీర్తిమంతుడ వవుతావు. తర్వాత మాలోకాన్ని అలంకరిస్తావు.'' అన్నాడు బ్రహ్మ. ''దైవానుగ్రహం'' అన్నాడు వాల్మీకి.తలవంచాడు. ఋషులూ, దేవతలుసహా బ్రహ్మఅదృశ్యుడయ్యాడు.

బ్రహ్మోపదేశానికీ, ఆదేశానికీ ఆనందించి, వాల్మీకి రామకథను రచించేందుకు సిద్ధమయ్యాడు. ధ్యానమగ్నుడయ్యాడు. రామకథ అంతా అతని కళ్ళకు బొమ్మ కట్టింది.

# కాలుష్యంతో.. కరుగుతున్న హిమ శిఖరాలు



గత ఐదు దశాబ్దాల్లో హిమాలయ ప్రాంతంలో హిమనీ నదుల సంఖ్య పెరిగింది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా హిమనీ నదులు తీవ్రంగా ద్రవీభవి స్తున్నాయి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పులు తీవ్ర పరిణామానికి సూచికగా పరిగణించాలని హిందూ కుష్ హిమాలయన్ (హెచ్‌కెహెచ్) సంస్థ పేర్కొంది. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులపై తొలిసారి అంచనా వేసింది. వాతావరణ మార్పుల వల్లే మంచు, వర్షపు పోకడల్లో మార్పులు చోటుచేసు కుంటున్నాయని పరిశోధకులు గుర్తించారు. మానవాళి విచ్చలవిడిగా విడుదల చేస్తున్న హానికారక వాయువులతో హిమశిఖరాలు నిలువునా కరిగిపోతున్నాయి. ఉష్ణోగ్రతల్లో పెరుగుదల వల్ల హిమానీ నదాలు తరిగిపోయి, జలవిలయానికి కారణ మవుతున్నాయి.

తాజాగా ఐస్‌లాండ్‌లో 20 ఏళ్లలో ఏకంగా 750 చదరపు కిలోమీటర్ల మేర మంచు కరిగిపోయింది. అంటే, అక్కడ ఏడు శాతం మంచునీళ్లలా మారిపోయింది. ఆ దేశ భూభాగంలో 10 శాతానికిపైగా విస్తరించి ఉన్న హిమనీనదాలు 2019లో 10,400 చదరపు కిలోమీటర్లకు కుచించుకుపోయినట్టు ఐస్‌లాండ్ సైంటిఫిక్ జర్నల్ జోకుల్ అధ్యయనంలో తేలింది. మనదేశంలోని హిమాలయాల ఉత్తర వాలులో హిమనీనదాలలోనూ తగ్గుదల స్పష్టంగా కనిపిస్తుంది. 1980-2010 మధ్య చంద్ర-భాగా బేసిన్‌లో సంవత్సరానికి 0.1 శాతం మేర, పోయిక్ బేసిన్‌లో 1986-2001 మధ్య ఒక్క శాతం కంటే ఎక్కువ తగ్గినట్లు గుర్తించారు. కాగా లడఖ్‌లో మాత్రం తక్కువ స్థాయిలో ప్రభావం చూపుతున్నప్పటికీ, హిమనీనదాలు పెద్దవాటి కంటే వేగంగా తగ్గిపోతున్నాయి. 1973 నుంచి హిందూ కుష్ పర్వతాలలో భారీగా మార్పులు సంభవించినప్పటికీ వీటి పరిశీలనకు ఎటువంటి అధ్యయనాలూ జరగలేదు. ఖంబు ప్రాంతంలోని అధ్యయనాల ప్రకారం 1962-2005 మధ్య కాలంలో సంవత్సరానికి 0.12o 0.05 శాతం, 1962-2011 మధ్యకాలంలో 0.27o 0.06 శాతం మార్పులు నమోదయ్యాయి.

అయితే 1890 నుంచి ఇప్పటి వరకూ 2,200 చదరపు కిలోమీటర్ల మంచు కరిగిపోగా.. అందులో మూడో వంతు గడచిన 20 ఏళ్లలోనే కరిగిపోవడం గమనార్హం. ఇది ఆ దేశ హిమనీనదాల్లో 18 శాతం. ఈ 20 ఏళ్లలో కరిగిన మంచు ఐస్‌లాండ్‌లోని అతిపెద్ద మంచుకొండ అయిన హోఫ్జోకల్‌కు దాదాపు సమానమని అధ్యయనం తెలిపింది. ఇక, 2014లో ఒక్జోకల్‌ను గ్లేసియర్ (హిమనీ నదం) హోదా నుంచి పరిశోధకులు తప్పించారు. రెండేళ్ల క్రితం ఆ హిమనీనదం పూర్తిగా కరిగిపోయింది.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 2.2 లక్షల హిమనీ నదాలుండగా.. అందులో చాలా వరకు వేగంగా కరిగిపోతున్నాయని ఇటీవల నాసా పరిశోధనల్లో వెల్లడయ్యింది. సముద్ర మట్టాల పెరుగుదలలో వీటి నీరు ఐదో వంతు (20%) అని ఈ ఏడాది ఏప్రిల్‌లో నేచర్ జర్నల్‌లో ప్రచురించిన ఫలితాల్లో పేర్కొన్నారు. 2000 నుంచి 2019 మధ్య ఏటా 26,700 కోట్ల టన్నుల మంచు కరిగినట్టు నాసా టెరా ఉపగ్రహ చిత్రాలు వెల్లడించాయి. 2000 నుంచి 2004 మధ్య ఏటా సగటున 22,700 కోట్ల టన్నుల మంచు కరిగితే.. అదే 2015 నుంచి 2019 మధ్య సగటు 29,800 కోట్లుగా తేలింది.

ఐస్‌లాండ్‌లో గ్లేసియర్స్‌కు ముప్పు పొంచి ఉందని, 2,200 నాటికి ఇవి పూర్తిగా కనుమరుగవుతాయని ఇటీవల నిపుణులు హెచ్చరించారు. '1890 నుంచి ఐస్‌లాండ్‌లో హిమానీనద-ప్రాంత వైవిధ్యాలు, వాతావరణంలోని వైవిధ్యాలకు స్పష్టమైన ప్రతి స్పందనను చూపుతాయి. దేశవ్యాప్తంగా హిమనీనదాలు కుదించుకుపోతున్నాయి. అయినప్పటికీ పర్యావరణానికి హాని కలిగించే కార్యకలాపాలు కొన్ని హిమనీనదాల ఉనికిని ప్రభావితం చేస్తాయి' అని అధ్యయనకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

అయితే ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటేన్ డెవలప్‌మెంట్ (ఐసిఐండి) ఆధ్వర్యంలో అంతకు మునుపు నిర్వహించిన ప్రాంతీయ అధ్యయనాలు అందుబాటులో లేకపోవడం వల్ల గతంలో నిర్వహించిన అనేక అధ్యయనాలను విశ్లేషించి ఓ అంచనాను రూపొందించింది. ఇప్పటివరకూ నమోదైన అంచనాలను అధ్యయనం చేసిన ఐసిఐఎండి భవిష్యత్తులో సంభవించే ప్రకృతి భయానక దృశ్యాన్ని గుర్తించింది. హిమనీ నదాల సంఖ్య పెరుగుదల ప్రధానంగా హిమనీనది విచ్ఛిన్నం కారణంగా పెద్ద నదులు చిన్న చిన్న నదులుగా విడిపోతున్నాయని గుర్తించారు. 1950 నుంచి హిమనీనదాల ప్రాంతంలో తగ్గుదల మాత్రమే గుర్తించారు. తూర్పు, మధ్య, పశ్చిమ హిమాలయాల్లో మంచుపర్వతాలు వేగంగా కుంచించుకుపోతున్నాయని అంచనా వేశారు. ఐసిఐఎంఒడి అంచనా ప్రకారం ప్రపంచంలో 1.5 డిగ్రీల సెల్సియస్, హెచ్‌కెహెచ్ ప్రాంతంలో మూడో వంతు హిమానీనదాలు 2100 నాటికి కనుమరుగవనున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో మూడింట రెండో వంతు కోల్పోయాము. 'ప్రపంచ సగటు కంటే పర్వతాలు వేగంగా వేడెక్కుతున్నాయి. గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయగలిగినప్పటికీ, పర్వత ఉష్ణోగ్రతలు 2 డిగ్రీల సెల్సియస్ కంటే పెరుగుదలను నమోదు చేసుకున్నాయి. పర్వత ఉష్ణోగ్రతలు 4-6 డి.సెకి పెరిగితే ఆహారం, పర్యావరణ వ్యవస్థల్లో మార్పులు, నీటి ప్రవాహాలు, విపత్తులు వంటి భయంకరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి తప్పదని డైరెక్టర్ జనరల్ డేవిడ్ జేమ్స్ మోల్డెన్ వివరించారు.

# చందనోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : చందనోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను గావించాలని జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున దేవదాయశాఖ అధికారులను ఆదేశం చారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరు, నగర పోలీసు కమిషనరు సి.హెచ్. శ్రీకాంత్ మరియు సింహాచలం ఎగ్జిక్యూటివ్ అధికారిణి సూర్యకళతో కలిసి మేనెల 3వ తేదీన చందనోత్సవానికి ఏర్పాట్ల పై సింహాచలంలో సమీక్ష చేశారు. ఈ సందర్భముగా 3వ తేదీన సింహాచ లానికి వచ్చే భక్తులకు ఎటువంటి యిబ్బంది కలుగకుండా ఏర్పాట్లు గావించాలని జిల్లా కలెక్టరు సింహాచలం ఎగ్జిక్యూటివ్ అధికారిని ఆదేశించారు. ఆ రోజున ప్రముఖుల రాక, దర్శనాల టైమ్ కేటాయింపు, వాహనాల రద్దీ తదితర విషయాలపై చర్చించి పలు సూచనలు చేశారు. తదుపరి ఆలయ పరిసరాలలో తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరు, పోలీసు కమిషనర్ శ్రీ వరహా నరసింహాస్వామి దర్శనం చేసుకున్నారు. ఎగ్జిక్యూటివ్ అధికారిణి సూర్యకళ వారికి ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్ర మంలో ఉపసంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వి.మణిరామ్, పలువురు పోలీసు అధికారులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



# జోన్-3లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెందిన జోన్-3 పరిధిలో ఖాళీగా ఉన్న దుకాణములు మరియు నెహ్రూ బజార్ (63 రూములు మినహాయించి), శ్రీనగర్ మరియు జగ్గారావు బ్రిడ్జి మార్కెట్లు, దొండపర్తి కళ్యాణమండపంలకు తేదీ. 06-05-2022న ఉదయం 11 గంటలకు జోన్-3 కార్యాలయం, ఆశీలు మెట్ట, విశాఖపట్నం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ తెలియజేశారు. కావున ఆసక్తి ఉన్న పాటదారులు బహిరంగ వేలంలో పాల్గొనవలసిందిగా కోరడమైనది మరిన్ని వివరాలకు జోనల్ కార్యాలయంలోని సంబంధిత పర్యవేక్షణ రెండు దినముల లోపల ఆఫీసు పనివేళలలో సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

# ఘనంగా ప్రారంభమైన మేజర్ పోర్టుల అథ్లెటిక్స్ చాంపియన్ షిప్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : : 43వ అఖిల భారత మేజర్ పోర్టుల అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2021-22 ను విశాఖలోని అక్కయ్య పాలెం పోర్టు స్టేడియంలో విశాఖపట్నం పోర్టు చైర్మన్ కె. రామమోహన రావు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ క్రీడలు 29-04-2022 నుంచి 01-05-2022 వరకూ జరగనున్నాయి. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఈ చాంపియన్ షిప్ కు అతిధ్యమిస్తోంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పోర్టు చైర్మన్ క్రీడలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడల ముగింపు కార్యక్రమం మే 1న పోర్టు స్టేడియంలో జరగనుంది. అథ్లెటిక్ చాంపియన్‌షిప్ 2021-22 లో చెన్నై పోర్టు అథారిటీ, ముంబై పోర్టు, కొచ్చిన్, దీన్ దయాళ్ పోర్టు, జెఎన్ పిటి, పారదీప్ పోర్టు, విశాఖపట్నం పోర్టు అథారిటీల నుంచి 119 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. మొదటి సెషన్ లో 100 మీటర్లు, 800 మీటర్ల మెన్స్ విభాగంలో పరుగు పందాలను నిర్వహించారు. ఈ రెండు ఈవెంట్లలో విశాఖపట్నం పోర్టు అథారిటీ విజయం సాధించింది. 800 మీటర్ల పురుషుల విభాగంలో విజయం సాధించిన క్రీడాకారులకు పోర్టు చైర్మన్ రామమోహనరావు చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు.

ప్రారంభోత్స కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే, ప్రధాన కార్యదర్శి టి. వేణుగోపాల్ పోర్టు విభాగాధిపతులు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ పరిశ్రమ దాదాపు 250కు పైగా అనుబంధ పరిశ్రమలకు మద్దతునందిస్తోంది

- న్యూ ఇండియా సమ్మిట్ (ఎన్ఐఎస్)నాల్గవ సంచికను వైజాగ్‌లో నిర్వహిస్తోన్న క్రెడాయ్
- ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించిన మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ ఎంవీవీ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) తమ 4వ ఎడిషన్ న్యూ ఇండియా సమ్మిట్ (ఎన్ఐఎస్)ను నిర్వహిస్తోంది. ఈ సదస్సు ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటుగా మెట్రోయేతర నగరాలలో వృద్ధి రోడ్‌మ్యాప్‌ను తమ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా డెవలపర్లు (ఎంఎస్ఎంఈ) వింగ్‌తో శక్తివంతం చేయడం లక్ష్యంగా చేసుకుంది. ఏప్రిల్ 29-30 తేదీలలో ఈ సదస్సు జరుగుతోంది.

ఈ సదస్సు ద్వారా రియాల్టీ డెవలపర్లు మెట్రోయేతర నగరాలలో ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించడంతో పాటుగా ఈ రంగం వేగవంతంగా అభివృద్ధి చెందడానికి తోడ్పడే పరిష్కారాలను గురించి కూడా చర్చించనున్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పురపాలక వ్యవహారాలు, నగరాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, విశాఖ ఎంపీ ఎం వీ వీ సత్యనారాయణ ప్రారంభించారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ "రియల్ ఎస్టేట్ పరిశ్రమ దాదాపు 250కు పైగా అనుబంధ పరిశ్రమలకు మద్దతునందిస్తోంది. ఇవన్నీ గృహ, నిర్మాణ రంగంపై ఆధారపడినవి. అందువల్ల అందుబాటు ధరలలో గృహాలనేవి ఇప్పుడు దేశానికి తక్షణావసరం. ముడి పదార్థాల ధరలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, రియల్ ఎస్టేట్ రంగ సర్వోన్నత సంస్థ క్రెడాయ్ ప్రయత్నాలను మేము ప్రశంసిస్తున్నాము. అని అన్నారు.

స్వతహాగా రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన ఎంపీ ఎం వీ వీ సత్యనారాయణ మాట్లాడుతూ "రియల్ ఎస్టేట్ పరిశ్రమలో ఎంఎస్ఎంఈలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. దీనితో పాటుగా స్థిరంగా ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకూ తోడ్పాటునందిస్తున్నాయి. మెట్రో నగరాలలో రద్దీ తగ్గించడంతో పాటుగా పలు ప్రయత్నాల ద్వారా ఆర్థిక వ్యవస్థకూ తోడ్పాటునందిస్తుంది.ప్రస్తుత ప్రభుత్వం, వ్యాపారాల పునరుద్ధరణ, ఈ రంగ అభివృద్ధి కోసం పలు సంస్కరణలను తీసుకువచ్చింది. రియల్ ఎస్టేట్ రంగ వృద్ధికి ఇది అత్యంత కీలకం.

ఈ పరిశ్రమ స్థిరమైన వృద్ధి దిశగా సిద్ధమవుతున్నవేళ, అందుబాటు ధరల్లో గృహ విభాగం అత్యంత కీలకమైన ప్రాధాన్యతను కలిగి ఉంది" అని అన్నారు.

క్రెడాయ్ నేషనల్ అధ్యక్షుడు హర్షవర్ధన్ పటోడియా ఈ సందర్భంగా మాట్లాడుతూ "క్రెడాయ్ వద్ద తాము దేశపు మెట్రోయేతర నగరాలు నూతన విప్లవానికి నాంది పలుకుతాయని నమ్ముతున్నాము.

కోవిడ్-19 మహమ్మారి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటుగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసింది. నిర్మాణ రంగ మెటీరియల్స్ ధరలు గణనీయంగా పెరగడంతో రియల్ పరిశ్రమ తీవ్రంగా ప్రభావితమవుతుంది. మరీ ముఖ్యంగా అందుబాటు ధరల్లోని గృహ విభాగంలో మొత్తంమ్మీద 15%కు పైగా నిర్మాణ వ్యవం పెరగడానికి కారణమవుతుంది.శిక్షణ కలిగిన కార్మికుల కొరత, ఇతర వనరుల లేమి, నిత్యం మారుతున్న చట్టబద్ధమైన మరియు నియంత్రణ అవసరాలు వంటివి ఈ రంగ అభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయి. ఈ నూతన వాతావరణానికి సృజనాత్మక ఆలోచనలు కావాల్సి ఉంది. తద్వారా ఈ మారుతున్న పరిస్థితులను ధీటుగా ఎదుర్కోగలము.

ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవడానికి సుప్రసిద్ధ డెవలపర్లు, విప్లవాత్మక పద్ధతుల కోసం వెదుకుతున్నారు. ఈ నాల్గవ ఎడిషన్ ఎన్ఐఎస్ ద్వారా పైన పేర్కొనబడిన సమస్యలకు పరిష్కారాలను అన్వేషించడానికి 'క్రూయిజ్ : నేవిగేట్ ద ఫ్యూచర్' అంటూ వినూత్న నేపథ్యం తీసుకున్నాం" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో క్రెడాయ్ నాయకత్వ బృందం హర్ష వర్ధన్ పటోడియా అధ్యక్షుడు తో పాటుగా ఉపాధ్యక్షులు మనోజ్ గౌర్, జి.రామ్ రెడ్డి, నరేంద్ర కుమార్, అన్షత్ రజెగోంకర్, మరియు సెక్రటరీ పంకజ్ గోయల్, క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బి రాజ శ్రీనివాస్, అధ్యక్షుడు క్రెడాయ్ విశాఖపట్నం కె ఎస్ ఆర్ కె రాజు, మరియు ఎన్ఐఎస్ కన్వీనర్ వి ధర్మేంద్ర పాల్గొన్నారు.



అంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా విశాఖపట్నం విచ్చేసిన మంత్రి కి స్వాగతం పలికిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి.



విశాఖపట్నం విమానాశ్రయం లో రాష్ట్ర హెూం శాఖా మంత్రి తానేటి వనిత కు స్వాగతం పలికి సత్కరించిన డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, విశాఖపట్నం జిల్లా సేవాదల్ అధ్యక్షులు యువశ్రీ తదితరులు

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com